టాప్ న్యూస్

ఆ పనికిమాలిన ట్రోఫీల కంటే
## ఈ చీర విలువైంది
- అవార్డులపై కంగనా రనౌత్ సంచలన వ్యాఖ్యలు

03



జమిలి ఎన్నికలకు
## ఇది పునాదే
- వచ్చే ఎన్నికల్లో అమలు చేయం
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ క్లారిటీ

02



## పాస్పోర్ట్ వచ్చేసింది
- ఇక బాబును ఎవ్వరూ ఆపలేరు
- ఫారిన్ ట్రిప్‌కు మహేశ్ బాబు

03





కంది రామచంద్రారెడ్డి
**వీకెండ్ అనాలసిస్**

ఎన్నికల్లో రాజకీయపార్టీలు చాలా హామీలు ఇస్తాయి. కొన్ని నెరవేరుస్తాయి. కొన్ని అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులను బట్టి వెనక్కు తగ్గుతాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన మొట్టమొదటి పథకం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం హిట్టయింది. ఇపుడు సన్నబియ్యం పథకం సూపర్ హిట్టయిందన్న ఫీడ్ బ్యాక్ ప్రభుత్వానికి వస్తున్నది. నాడు ఎన్టీఆర్ కు 2రూపాయల కిలోబియ్యం పేరు తెచ్చిన తరహాలో ముఖ్యమంత్రికి సన్నబియ్యం రేవంతన్నగా పేరు వస్తున్నది. ఓవైపు హెచ్ సియు వివాదంలో.. ప్రభుత్వపెద్దలు, విపక్షాలు తలమునకలై ఉండగా, గ్రామాల్లో ప్రజలు సన్న బియ్యం సంతోషంలో ఉన్నట్లు కనబడింది. ప్రభుత్వం పబ్లిసిటీ చేయకున్నా లబ్దిదారులే పథకానికి ప్రచారకర్తలుగా మారారు. ఓవైపు సుప్రీం కోర్టులో ప్రభుత్వానికి ఇబ్బందికర వాతావరణం ఏర్పడగా, మంత్రివర్గ విస్తరణ ఎప్పటి లాగా వాయిదాపడింది. ముఖ్యమంత్రి జపాన్ పర్యటన నేపథ్యంలో ఈ నెలలో విస్తరణ అంశం తేలే అవకాశం కూడా లేదు.

- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్

ఎడిటోరియల్ పేజీ 4లో ›


ANN తెలుగు

Follow: @ANNTELUGU

06-04-2025

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 125 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM





"హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, పీసీసీఎఫ్ ఆర్.ఎం. దోబ్రియాల్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. - మహా"

# ప్రజాస్వామ్యానికే.. ఇది పెనుసవాల్

## కంచ గచ్చిబౌలిపై ఏఐ ద్వారా కృత్రిమ వివాదం సృష్టి

ఆందోళన వ్యక్తం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. కృత్రిమ ప్రచారంపై కోర్టులకు తెలపాలన్న సీఎం రేవంత్

సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణ కోరాలి

జాతీయ స్థాయిలో ఫేక్ వీడియోలు చర్చకు పెట్టారు.. ఫోరెన్సిక్ సైబర్ క్రైమ్ విభాగాలు మరింత పటిష్టం

25 ఏండ్లలో కంచె గచ్చిబౌలిలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారన్న అధికారులు

### 400 ఎకరాల వివాదంపై రంగంలోకి మీనాక్షి
- మంత్రుల కమిటీతో కీలక భేటీ
- హెచ్ సియు విద్యార్థులకు కీలక హామీ

02




మెట్రో ఎలక్ట్రికల్ బస్సుల్లోనూ
# ఉచిత ప్రయాణం

## మహిళలకు గుడ్ న్యూస్ తెలిపిన రేవంత్ ప్రభుత్వం

**మహా :** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో కీలక మార్పుల చోటు చేసుకుది. 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకానికి ఆదరణ పెరుగుతోంది. ఈ పథకం అమలును మరింతగా విస్తరించేలా నిర్ణయాలు జరుగుతున్నాయి.

మిగతా 2లో ›



మాజీ ఉప ప్రధానమంత్రి డా. బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతిని పురస్కరించుకొని బషీర్‌బాగ్‌లోని విగ్రహానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పుష్పాంజలి



పార్టీని వీడిన ఎమ్మెల్యేలను
# మళ్లీ తీసుకోవాలా.. వద్దా?
- నేతల అభిప్రాయం కోరిన కేసీఆర్
- వెనక్కు తీసుకోవొద్దన్న నేతలు
- ఖమ్మం, మహబూబ్ నగర్, నల్లగొండ జిల్లాల సమీక్ష

సిద్దిపేట, మహా: పార్టీని వీడిన ఎమ్మెల్యేలను మళ్లీ తీసుకోవాలా.. వద్దా? అని గులాబీ దళపతి కేసీఆర్ శనివారం నేతల అభిప్రాయం అడిగారు. వెళ్లిన వారిని మళ్లీ వెనక్కు తీసుకోవద్దని నేతలు తెలిపారు.

మిగతా 2లో ›



## హైదరాబాద్ ఎమ్మెల్సీ మాదే..
- ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం
- పార్టీలో అంతర్గత సమస్యలు సహజం
- వాటిపై కూర్చుని చర్చించుకుని పరిష్కరించుకుంటాం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధీమా

వివరాలు 2లో ›

# ఏపీ ప్రాజెక్టులపై సుప్రీంకు తెలంగాణ సర్కార్

## రాయలసీమ, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, బనకచర్లపై పిటిషన్ వేయాలని నిర్ణయం

### ఏజీతో చర్చించిన మంత్రి ఉత్తమ్

**మహా :** ఏపీ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించనుంది. ఈ మేరకు స్టాండింగ్ కమిటీ, అడ్వకేట్ జనరల్‌తో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్న ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), అపెక్స్ కౌన్సిల్, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగే విధంగా ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మిస్తే చేతులు కట్టుకొని చూస్తూ కూర్చోమని ఈ సందర్భంగా మంత్రి హెచ్చరించారు. ఏపీ ప్రభుత్వం బనకచర్ల, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేంద్రం నుండి అక్రమంగా నిధులు తెచ్చి, నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించనుంది. చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నాడని, బనకచర్ల, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను అడ్డుకునేందుకు సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రజల తరుపున పోరాడి తీరుతామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.





## ప్రతిపక్షాల అసత్యాలను తిప్పికొట్టాలి
- కాంగ్రెస్ కు రక్షణ కవచంలా పని చేయాలి
- యూత్ కాంగ్రెస్ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

03

# మంత్రుల్లో శ్రీధర్ బాబు ఫస్ట్

## తుమ్మల నాగేశ్వరరావు లాస్ట్

### ఉత్తమ్, సీతక్క బెస్ట్ .. ఎమ్మెల్యేలలో హరీషే టాప్



**మహా :** పదేళ్ళ బీఆర్ఎస్ పాలనకు చరమ గీతం పాడిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. 15 మాసాలలో తెలంగాణలో ఎమ్మెల్యేల పనితీరు ఎలా ఉంది, ఎవరు ఏ మేరకు పని చేస్తున్నారు,

మిగతా 2లో ›




## శ్రీలంకలో ప్రధానికి గ్రాండ్ వెల్‌కమ్

దేశ అత్యున్నత పురస్కారం అందజేత

భారత్, శ్రీలంక మధ్య ప్రతిష్టాత్మక రక్షణ సహకార ఒప్పందం

ప్రధానికి ఘనస్వాగతం పలికిన అధ్యక్షుడు దిసనాయకే

వివరాలు 2లో ›




రైతులను వ్యాపారవేత్తలుగా
# మారుస్తాం

ట్రంప్ సుంకాల పెంపు నిర్ణయం మనకు అనుకూలమే

మంత్రి శ్రీధర్ బాబు

వివరాలు 3లో ›

# హైదరాబాద్ ఎమ్మెల్సీ మాదే..

## ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం

### పార్టీలో అంతర్గథ సమస్యలు సహజం

### వాటిపై కూర్చుని చర్చించుకుని పరిష్కరించుకుంటాం

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధీమా



**మహా :** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీజేపీదే అని రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన కిషన్ రెడ్డి తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని చెప్పారు. అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యా బలం ఉంటే బీజేపీనే గెలిచేదని, సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరింపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సంబంధం లేదని అన్నారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడించాలని, బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విబేధాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాగా హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు పేరును పార్టీ అధిష్టానం ఖరారు చేసిన విషయం తెలిసిందే.




# మెట్రో ఎలక్ట్రికల్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

## మహిళలకు గుడ్ న్యూస్ తెలిపిన రేవంత్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

అందులో భాగంగా మరో కేటగిరీ బస్సులకు ఈ పథకం అమలు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు ఈ పథకంలో భాగంగా మహిళలకు సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులతో పాటు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అమలు చేస్తున్నారు. ఇప్పుడు మెట్రో ఎలక్ట్రిక్ బస్సుల్లో కూడా ఈ పథకం వర్తింప చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. తాజాగా టీజీఆర్టీసీ కొత్తగా మెట్రో ఎలక్ట్రిక్ బస్సులను అందు బాటులోకి తెచ్చింది. మరో 500 బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మెట్రో ఎలక్ట్రిక్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వర్తింపు పైన ఇప్పటి వరకు స్పష్టత లేదు. కాగా, ఈ విషయంపై టీజీఎస్ఆర్టీసీ అధికారులు క్లారిటీ ఇచ్చారు. మెట్రో ఎలక్ట్రిక్ బస్సులపై మహాలక్ష్మి ఫ్రీ పథకం వర్తిస్తుందని స్టిక్కర్ల ద్వారా ప్రచారం చేస్తున్నారు. మోడ్రన్ లుక్, కంఫర్టబుల్ సీటింగ్ తో నాన్ ఏసీ ఎలక్ట్రిక్ మెట్రో బస్సులను టీజీఎస్ఆర్టీసీ ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు వివరించారు. సాధారణ బస్సుల కంటే ఎలక్ట్రిక్ బస్సులు చాలా సౌకర్యంగా ఉండటంతో వాటిలో మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కోసం వీటికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు.



# జమిలి ఎన్నికలకు ఇది పునాదే

## వచ్చే ఎన్నికల్లో అమలు చేయం

### కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ క్లారిటీ

**మహా:** జమిలి ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ప్రచారాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల సమయంలో వీటిని అమలు చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. చెన్నైలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దాదాపు రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలతో ఈ భారీ వ్యయం ఆదా అవుతుందన్నారు. పార్లమెంటు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే.. దేశ జీడీపీలో 1.5శాతం పెరుగుదల కనిపిస్తుంది. విలువ పరంగా చూస్తే.. ఆర్థిక వ్యవస్థకు రూ.4.5లక్షల కోట్లు చేకూరుతాయి. జమిలి ఎన్నికల వల్ల కలిగే ప్రయోజనానికి ఇదో ఉదాహరణ'' అని కేంద్ర మంత్రి చెప్పారు. కొన్ని పార్టీలు దీనిపై అసత్య ప్రచారాలు చేస్తూ.. గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని విమర్శించారు. 2034 తర్వాతే ఇవి అమలు అవుతాయని, ఇప్పుడు వాటికి పునాది మాత్రమే పడిందన్నారు.

# మంత్రుల్లో శ్రీధర్ బాబు ఫస్ట్

## తుమ్మల నాగేశ్వరరావు లాస్ట్.. ఉత్తమ్, సీతక్క బెస్ట్ .. ఎమ్మెల్యేలలో హరీషే టాప్

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల్లో వారిపై ఉన్న అభిప్రాయం ఏమిటన్నది పీపుల్స్ పల్స్‌సౌత్ ఫస్ట్ వెబ్ సైట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో తేటతెల్లమైంది. బీఆర్ఎస్ కు చెందిన సిద్దిపేట శాసనభ్యులు, మాజీ మంత్రి టి.హరీష్ రావు మొదటి స్థానంలో ఉండగా, అదే పార్టీకి చెందిన సంగారెడ్డి శాసనభ్యులు చింతా ప్రభాకర్ సర్వేలో చివరి స్థానంలో నిలిచారు. పీపుల్స్ పల్స్ సంస్థసౌత్ ఫస్ట్ వెబ్ సైట్ 28 మార్చి నుండి 3 ఏప్రిల్ వరకు 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే నిర్వహించింది. ఈ సర్వే కేవలం ఎమ్మెల్యే పని తీరు ఎలా ఉంది అనే అంశంపైన మాత్రమే నిర్వహించడం జరిగింది తప్ప ఆయా నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తారు ? ఎవరు ఓడిపోతారు అనే అంశంపైన మాత్రం కాదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గాన్ని ఈ సర్వేలో మినహాయించారు. ఎమ్మెల్యేల పనితీరు ఎలా ఉందని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పీపుల్స్ పల్స్ సంస్థ సౌత్ ఫస్ట్ వెబ్సైట్ నిర్వహించిన సర్వే ప్రకారం 24 ఎమ్మెల్యేల పనితీరు బాగుందని, 36 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదని, 58 మంది ఎమ్మెల్యేల పనితీరు పర్వాలేదని వెల్లడైంది. రాష్ట్రంలో ప్రస్తుతం అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో ఏడుగురు పనితీరు బాగుందని, 37 మంది ఎమ్మెల్యేల పనితీరు పర్వాలేదని, 20 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదని సర్వేలో వెల్లడైంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలలో 12 మంది ఎమ్మెల్యేల పని తీరు బాగుందని, 13 మంది ఎమ్మెల్యే పని తీరు పర్వాలేదని, 13 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదని, బీజేపీకి సంబంధించి ముగ్గురు ఎమ్మెల్యేల




పని తీరు బాగుందని, ఒక ఎమ్మెల్యే పనితీరు బాగోలేదని, నలుగురు ఎమ్మెల్యేల పని తీరు పర్వాలేదని, ఎంఐఎం ఎమ్మెల్యేలలో ఇద్దరు ఎమ్మెల్యేల పని తీరు బాగుందని, ఇద్దరు ఎమ్మెల్యేల పని తీరు బాగోలేదని, ముగ్గురు ఎమ్మెల్యేల పని తీరు పర్వాలేదని వెల్లడైంది.

సీపీఐకి చెందిన ఒకే ఒక ఎమ్మెల్యే పనితీరు పర్వాలేదని సర్వేలో తేలింది. ఈ సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా 10 మంది టాప్ ఎమ్మెల్యేలలో బీఆర్ఎస్ కు చెందిన హరీషా రావు ప్రథమ స్థానంలో, బీజేపీకి చెందిన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి 10 స్థానంలో ఉన్నారు. టాప్ 10 మంది ఎమ్మెల్యేలలో ఐదుగురు బీఆర్ఎస్ కు చెందిన వారు కాగా, ఇద్దరు అధికార కాంగ్రెస్ పార్టీ, ఇద్దరు బీజేపీ, ఒకరు ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యేలున్నారు. టాప్ 10లో అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రాతినిథ్యం వహిస్తున్న మంథని ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు 3వ స్థానంలో ఉండగా, హుజుర్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 9వ స్థానంలో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టాప్ 10 ఎమ్మెల్యేలలో బీఆర్ఎస్ తరఫున మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత కేసీఆర్ 2వ స్థానంలో, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ 7వ స్థానంలో ఉన్నారు. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి 5వ స్థానంలో, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి 6వ స్థానంలో ఉన్నారు. మంత్రులలో ఉత్తమ్, సీతక్క బెస్ట్ గా నిలిచారు.



# శ్రీలంకలో ప్రధానికి గ్రాండ్ వెల్‌కమ్

## దేశ అత్యున్నత పురస్కారం అందజేత

### భారత్, శ్రీలంక మధ్య ప్రతిష్టాత్మక రక్షణ సహకార ఒప్పందం

### ప్రధానికి ఘనస్వాగతం పలికిన అధ్యక్షుడు దిసనాయకే

**మహా :** భారత ప్రధాని నరేంద్ర మోదీకి మరో దేశ అత్యున్నత పురస్కారం లభించింది. శ్రీలంక అత్యున్నత పురస్కారమైన మిత్ర విభూషణ అవార్డును ఆ దేశ అధ్యక్షుడు దిసనాయకే ప్రధాని మోదీకి ప్రదానం చేశారు. శ్రీలంక అత్యున్నత పురస్కారం లభించటం 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు మోదీ తెలిపారు. 2019 ఉగ్ర దాడి, కొవిడ్, ఆర్థిక సంక్షోభం సహా ప్రతి క్లిష్ట పరిస్థితులో శ్రీలంకకు భారత్ అండగా నిలిచినట్లు ప్రధాని గుర్తు చేశారు. భారత్, శ్రీలంక మధ్య తొలిసారి ప్రతిష్టాత్మక రక్షణ సహకార ఒప్పందం జరిగింది. ఈ మేరకు అందుకు సంబంధించిన ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. శ్రీలంక పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ, రాజధాని కొలంబోలో అధ్యక్షుడు దిసనాయకేతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ భేటీలో రక్షణ సహా పలు కీలక రంగాలకు సంబంధించిన ఒప్పందాలు జరిగాయి. ట్రింకోమలీని ఇంధన కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు జరిగిన ఒప్పందంపై ఇరుదేశాలు సంతకం చేశాయి. అలాగే శ్రీలంకకు బహుళ రంగాల గ్రాంటును సులభతరం చేసే మరో ఒప్పందం కూడా జరిగింది.

**థాయ్ లాండ్ నుంచి శ్రీలంకకు..**

అంతకుముందు థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరిగిన బిమ్‌సెక్ట్ సదస్సు ముగిసిన అనంతరం శ్రీలంక చేరుకున్న ప్రధానికి ఘనస్వాగతం లభించింది. కొలంబో నడిబొడ్డున ఉన్న చారిత్రక ఇండిపెండెన్స్ స్క్వేర్ వద్ద అధ్యక్షుడు దిసనాయకే ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. తర్వాత సైనిక గౌరవ వందనం స్వీకరించారు. లంక ఇండిపెండెన్స్ స్క్వేర్ వద్ద ఓ విదేశీ అధినేతకు స్వాగతం లభించడం ఇదే ప్రథమమని విదేశాంగ శాఖ పేర్కొంది.

# ప్రజాస్వామ్యానికే.. ఇది పెనుసవాల్




### కంచ గచ్చిబౌలిపై ఏఐ ద్వారా కృత్రిమ వివాదం సృష్టి

### ఆందోళన వ్యక్తం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### కృత్రిమ ప్రచారంపై కోర్టులకు తెలపాలన్న సీఎం రేవంత్

### సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణ కోరాలి

### జాతీయ స్థాయిలో ఫేక్ వీడియోలు చర్చకు పెట్టారు

### ఫోరెన్సిక్ సైబర్ క్రైమ్ విభాగాలు మరింత పటిష్టం

### 25 ఏండ్లలో కంచె గచ్చిబౌలిలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారన్న అధికారులు

**మహా :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు బిల్డింగ్ లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించేటప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్ లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించేలోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్లోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందన్నారు.

**కిషన్ రెడ్డి, జాన్ అబ్రహాం, దియామీర్జా, రవీనా టాండన్ కూడా..**

ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా ఠండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు పేర్కొన్నారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని సమావేశం అభిప్రాయపడింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్ ను సమకూర్చుకోవాలని సీఎం సూచించారు.



# పార్టీని వీడిన ఎమ్మెల్యేలను మళ్లీ తీసుకోవాలా.. వద్దా?

(మొదటి పేజీ తరువాయి)

ఎర్రవల్లిలోని నివాసంలో ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లా పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. రజతోత్సవ కార్యక్రమాలు, వరంగల్ సభ విషయమై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రజతోత్సవ కార్యక్రమాలు, వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్ని నియోజకవర్గాల నుంచి వచ్చే నేతలు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానుల కోసం సరిపడా ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ పరంగా బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు కేసీఆర్ తెలిపారు. వార్షికోత్సవం తర్వాత సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, తదితర అంశాలపై దృష్టి సారించనున్నట్లు చెప్పారు. సుదీర్ఘకాలం రాష్ట్రం కోసం ఉద్యమించిన బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రయోజనాలు ముఖ్యమని, అందుకే అద్భుతంగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం నష్టపోతోందని అన్నారు. ఇప్పుడు రాష్ట్రం నష్టపోతోందన్న ఆయన, జీఎస్టీ వృద్ధి రేటులో రాష్ట్రం చివరి స్థానంలో ఉందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయిందని, ప్రభుత్వ అసమర్థ విధానాలే ఇందుకు కారణమని కేసీఆర్ ఆరోపించారు. భూములు అమ్మకపోతే రాష్ట్రాన్ని నడపడం కష్టమన్న పరిస్థితికి తీసుకొచ్చారని, కాంగ్రెస్ అధిష్టానానికి కూడా వారు ఇదే విషయాన్ని చెప్పినట్లు సమాచారం అని కేసీఆర్ నేతలతో అన్నట్లు తెలిసింది. ఉన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సరిగ్గా అమలు చేయలేని ఈ ప్రభుత్వం కొత్తవాటిని ఎలా చేస్తుందని అన్నారు. గ్రామాల్లో విద్యుత్ కోతలు, నీటి కొరత ఉందని ఈ ఏడాది వర్షాలు బాగా పడ్డప్పటికీ కూడా ప్రభుత్వ వైఫల్యంతో కొరత ఏర్పడే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఈ సమావేశంలో పాలేరు, షాద్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, తదితర నియోజకవర్గాలను ప్రస్తావించినట్లు తెలిసింది. కచ్చితంగా భవిష్యత్తు బీఆర్ఎస్ దేనని, మంచి చేసిన తమను ప్రజలు ఆదరిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ నేతలందరూ ప్రజల మధ్యే ఉంటూ కష్టపడాలని చూస్తుండగానే రెండేళ్ల కాలం గడిచిపోతుందని అన్నారు. సమావేశంలో కేటీఆర్, రవిచంద్ర, జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాసగౌడ్, పువ్వాడ అజయ్, రేగా కాంతారావు తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ కొత్త సీఎస్‌గా రామకృష్ణరావు!

## శాంతి కుమారికి ఆర్టీఐ చీఫ్ కమిషనర్?

సీఎం అధ్యక్షతన కీలక భేటీ.. ఇప్పటికే నిర్ణయం.. ప్రకటనపై ఆచితూచి

మానవహక్కుల కమిషన్, లోకాయుక్తపైనా చర్చలు



**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్‌ల ఎంపిక రేవంత్ సర్కారు కసరత్తు ముమ్మరం చేసింది. శనివారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ గైర్హాజరు అయ్యారు. సెక్రటేరియట్ లో జరిగిన సమావేశంలో ఆర్టీఐ టీంతోపాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త, హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్, సభ్యుల ఎంపిక పైన కూడా చర్చ నడిచింది. ఆయా రంగాల్లో నిపుణులైన వారి పేర్లు ఈ సందర్భంగా చర్చకు వచ్చినట్టు సమాచారం.

**కొత్త బాధ్యతల్లోకి శాంతి కుమారి**

ఆర్టీఐ ప్రధాన కమిషనర్‌గా మాత్రం శాంతికుమారి పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఆమె ప్రభుత్వం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఈ ఏడాది చివరికి ఆమె రిటైర్ కాబోతున్నారు. ఇంతలోనే ఆమెను ఆర్టీఐ ప్రధాన కమిషనర్‌గా నియమించే అవకాశం లేకపోలేదని తెలుస్తోంది. ఆమె స్థానం కొత్త సీఎస్‌గా అందరి కంటే ముందు ఉన్న రామకృష్ణారావును నియమించబోతున్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**కొత్త సీఎస్‌గా రామకృష్ణ**


1989 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన శాంతి కుమారి ఏప్రిల్ 30న రిటైర్ కాబోతున్నారు. ఆమెను కేసీఆర్ 2023 జనవరి 11వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అప్పటి వరకు సీఎస్‌గా సోమేష్‌కుమార్ ఉండే వాళ్లు. వాస్తవంగా సోమేశ్ కుమార్ ఏపీకి కేటాయించిన ఉద్యోగి. అక్కడ పని చేయడం ఇష్టంలేకపోవడంతో తెలంగాణలోనే ఉంటానంటూ కోర్టులో పోరాడుతూ వచ్చారు. చివరకు అక్కడ ఎదురు దెబ్బ తగలడంతో సీఎస్ పదవికి అకస్మాత్తుగా రాజీనామా చేయాల్సి వచ్చింది. దీంతో ఆయన స్థానంలో సీఎస్‌గా శాంతికుమారికి అవకాశం లభించింది. కొత్త ప్రభుత్వం వచ్చినప్పటికీ ఆమెను మార్చకుండా కొనసాగించారు. ఇప్పుడు ఆమె రిటైర్ కానుండటంతో ఆమెను ఆర్టీఐ ప్రధాన కమిషనర్‌గా పంపిస్తారు. ఆమె స్థానం రామకృష్ణారావును నియమించే అవకాశం ఉంది. ప్రస్తుతం రామకృష్ణ ఆర్థిక, ప్రణాళిక విభాగానికి స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్నారు. 1991 బ్యాచ్‌కు చెందిన తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 10 బడ్జెట్‌లు ప్రవేశపెట్టడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (CGG) డైరెక్టర్ జనరల్‌గా కూడా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదిలాబాద్, గుంటూరు కలెక్టర్‌గా సేవలు అందించారు. ఆయన కాన్పూర్, ఢిల్లీలోని IITల్లో గ్రాడ్యుయేట్, మాస్టర్స్ డిగ్రీలు పొందారు.

**రెండేళ్లుగా ఆర్టీఐ ప్రధాన కమిషనర్ పదవి ఖాళీ**

ఇప్పటి వరకు తెలంగాణలో ఉన్న ప్రధాన సమాచార కమిషన్ పదవీ కాలంలో ఫిబ్రవరితో ముగిసింది. ఇప్పటి వరకు కొత్త వ్యక్తులను నియమించలేదు. ఇప్పుడు దీనిపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ రానున్నట్టు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఖాళీ అయిన సమాచార కమిషన్ సభ్యులను కమిషనర్‌ను రెండు నెలల్లో ఎంపిక చేయాలి. కానీ తెలంగాణ సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ పదవీ కాలం 2023లోనే ముగిసింది. ఇప్పటి వరకు నియామకం చేపట్టలేదు. రెండేళ్లుగా ఖాళీగా ఉన్న ఆర్టీఐ ప్రధాన కమిషనర్ పదవులు భర్తీ చేయడానికి గతేడాదే తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. దీనికి వివిధ వర్గాల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. చాలా మంది అప్లై చేసుకున్నట్టు సమాచారం. వాటిలో చాలా వరకు అధికారురు స్క్రూటినీ చేశారు. ఇప్పుడు ప్రభుత్వం ఫైనల్ వడపోతకు శ్రీకారం చుట్టింది. ఈ పేర్లపై ఒకట్రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. అయితే నెలాఖరులో సిఎస్ పదవీవిరమణ చేయనున్న నేపథ్యంలో అప్పటిదాకా చూస్తారా ముందే ప్రకటిస్తారా అన్నది చూడాలి.

# ట్రంప్ చర్యలతో యూఎస్‌లో ఉద్యోగాలుండవ్

## జేపీ మోర్గాన్




ట్రంప్ చర్యలతో ఈ ఏడాదిలోనే అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి ప్రవేశించే అవకాశం ఉందని ప్రముఖ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జేపీ మోర్గాన్ అంచనా వేసింది. ఇంతకుముందు 40 శాతం ఉన్న ఈ అవకాశం ఇప్పుడు 60శాతానికి పెరిగినట్లు పేర్కొంది. అంతేకాకుండా దేశ స్థూల దేశీయోత్పత్తి పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ప్రపంచ దేశాలపై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలే దీనికి ప్రధాన కారణమని జేపీ మోర్గాన్ సీఈవో మైఖేల్ ఫెరోలి పేర్కొన్నారు. మాంద్యం వల్ల అమెరికాలో నిరుద్యోగ రేటు 5.3 శాతానికి పెరుగుతుందని.. దీనివల్ల అగ్రరాజ్యంలో ఉద్యోగాలుండవని పేర్కొన్నారు. ప్రపంచదేశాల నుంచి యూఎస్‌కు వచ్చే దిగుమతులు 20శాతం కంటే ఎక్కువగా తగ్గే అవకాశం ఉందని యూఎస్ ఆర్థికవేత్త జోనాథన్ పింగిల్ పేర్కొన్నారు. రాబోయే త్రైమాసికాలలో జీడీపీలో దిగుమతులు 1986కు ముందు స్థాయిలకు తిరిగి వెళ్లే అవకాశం ఉందన్నారు. అమెరికా నూతన సుంకాల విధానంపై ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ సైతం ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్ యంత్రాంగం అమలుచేస్తున్న సుంకాలు దేశానికి గతంలో ఊహించిన దానికంటే చాలా ఎక్కువ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తాయన్నారు. బార్క్లేస్, బోఫా గ్లోబల్ రీసెర్చ్, డ్యూష్ బ్యాంక్, యూబీఎస్ గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్ వంటి ఇతర పరిశోధనా సంస్థలు సైతం అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు అమెరికా ఆర్థికవ్యవస్థను పతనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించాయి.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా అన్ని ప్రపంచదేశాలపై సుంకాలతో విరుచుకుపడ్డారు. తమతో వాణిజ్య లావాదేవీలు ఉన్న దేశాలన్నింటిపైనా ఆయన టారిఫ్‌లు వేశారు. భారత్ 27శాతం, వియత్నాం 46 శాతం, ఇజ్రాయెల్ 17 శాతం సుంకాలు విధించారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని.. అయితే కనీసం 10% సుంకం చెల్లించాలని ఆయన స్పష్టంచేశారు. మొత్తం 27 శాతం టారిఫ్‌లో 10 శాతం సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి రానుండగా.. మిగతా 17 శాతం ఏప్రిల్ 10 నుంచి విధించనున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ ప్రకటన తో స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి.

## 400 ఎకరాల వివాదంపై..
# రంగంలోకి మీనాక్షి

మంత్రుల కమిటీతో కీలక భేటీ

హెచ్ సియు విద్యార్థులకు కీలక హామీ



**హైదరాబాద్, మహా:** కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి వివాదంపై ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్పందించారు. శనివారం సచివాలయంలోని డిప్యూటీ సీఎం ఛాంబర్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబులతో ఆమె సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో కమిటీ వేసినట్లు స్పష్టం చేశారు. కమిటీ సభ్యులతో ఇప్పటికే అన్ని విషయాలను చర్చించినట్టు చెప్పారు. ఈ విషయంలో ఎవరికీ నష్టం కలుగకుండా వివాదాన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల లేఖలపై సమాచారం సేకరిస్తామని.. ప్రతిపక్షాల ఆరోపణలు పరిగణలోకి తీసుకొని.. వాస్తవాలేంటో ప్రజలకు క్లియర్‌గా చెబుతామని అన్నారు. ఆ తర్వాత గాంధీభవన్ వేదికగా ఎన్ఎస్‌యూఐ నేతలతో మీనాక్షి నటరాజన్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్, cwc సభ్యులు వంశీచంద్ రెడ్డి, ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం


**ఢిల్లీ, మహా:** వాడీవేడి చర్చలతో పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం రాత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటికే ఈ కొత్త చట్టాన్ని కాంగ్రెస్, ఎంఐఎం, ఆమ్ ఆద్మీ పార్టీ సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. ఈ కొత్త చట్టం వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగం, ఆక్రమణలు ఆపడానికి ప్రయత్నిస్తుందని ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించింది. ఈ చట్టం ముస్లింలకు ఎంత మాత్రం వ్యతిరేకం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కానీ దేశవ్యాప్తంగా ఉన్నముస్లింలలో ఈ చట్టంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ సమావేశమయ్యారు. తన పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి అయిన శ్రీధర్ బాబును ఆయన కోరారు. నియోజకవర్గంలో తాగునీటి సరఫరా సరిగా లేదని, రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, చెరువులు మురికి కూపాలుగా మారాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే, హైడ్రా పేరిట డబ్బులు వసూలు చేస్తున్న బ్లాక్‌మెయిలర్లపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్న దేవాలయాలను కూడా దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావడంతో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెల్లడించారు. నగరానికి నలువైపులా డంప్ యార్డులు ఉండాలని కోరారు. నగరంలోని చెత్తనంతటినీ బాలాజీనగర్ పంపిస్తే అక్కడి ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని ఆయన కోరారు.

# పాస్పోర్ట్ వచ్చేసింది

- ఇక బాబును ఎవ్వరూ ఆపలేరు
- ఫారిన్ ట్రిప్పుకు మహేశ్ బాబు



సూపర్ స్టార్ మహేశ్ బాబు దిగ్గజ దర్శకుడు రాజమౌళి కాంబోలో ఓ మూవీ తెరకెక్కుతోంది. జక్కన్నతో సినిమా అంటే ఆషామాషీ వ్యవహారమేమీ కాదు. ఆయన సినిమా షూటింగ్ దాదాపు రెండు మూడేళ్లు పడుతుంది. ఈ సమయంలో హీరో లుక్ బయటపటకుండా ఉండేందుకు జక్కన్న చాలా జాగ్రత్తపడతారు. సినిమా మొదలైన దగ్గర నుంచి హీరోలను బయటికి ఎక్కడికీ వెళ్లకుండా చూసుకుంటారు. అలాగే ఆయన సినిమా పూర్తయ్యే వరకూ మరో కమిట్మెంట్కు ఛాన్స్ ఉండకపోవచ్చు. కానీ, దీనికి భిన్నంగా మహేశ్ ఎయిర్పోర్ట్లో కనిపించారు. తాజాగా మహేశ్ హైదరాబాద్ ఎయిర్పోర్ట్లో కనిపించారు. ఆయన వెంట కుమార్తె సితార కూడా ఉంది. ఈ క్రమంలోనే మహేశ్ సరదాగా తన పాస్పోర్ట్ను ఫోటోగ్రాఫర్లకు చూపిస్తూ వెకేషన్ మూడ్లో కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. దీంతో దీనిపై అభిమానులు ఫన్నీ కామెంట్లు పెడుతున్నారు.

**పాస్ పోర్ట్ జక్కన్న చేతిలో**

మహేశ్ కంప్లీట్గా ఫ్యామిలీ మ్యాన్. షూటింగ్ సమయాల్లో ఏ మాత్రం కాస్త ఖాళీ దొరికినా కుటుంబంతో కలిసి, ఫారిన్ ట్రిప్పు వెళ్తుంటారు. అలాంటి ఆయన రాజమౌళితో సినిమా అంటే రెండుమూడేళ్లు ట్రిప్పుకు వెళ్లరేమో అని అభిమానులు అనుకున్నారు. అటు రాజమౌళి కూడా ఇదే అర్థం వచ్చేలా మహేశ్ పాస్ పోర్ట్ తీసుకుంటున్నట్లు ఇటీవల ఓ వీడియో సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతోసినిమా షూట్ పూర్తయ్యేవరకూ సూపర్ స్టార్ లాక్ అయినట్లే అనుకున్నారందరూ. కానీ, మహేశ్ స్టైలే వేరు. జక్కన్న దగ్గర్నుంచి తిరిగి తీసుకున్నానంటూ సరదాగా పాస్ పోర్ట్ చూపించిన వీడియో వైరల్గా మారింది. దీంతో మరోసారి సోషల్ మీడియాలో ఫుల్ మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు. జక్కన్న దగ్గర మహేశ్ పాస్పోర్ట్ దొంగిలించారని, ఎట్టకేలకు మహేశ్ తన పాస్పోర్ట్ దక్కించుకుని ఫారిన్ టూర్ వెళ్తున్నారని కొందరు మీమ్స్ చేస్తున్నారు. కాగా, 'ఎస్ ఎస్ ఎంబి 29' వర్కింగ్ టైటిల్తో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు.

# 86 మంది మావోయిస్టుల లొంగుబాటు

వారికి గరిష్టంగా రూ.4 లక్షల రివార్డు: పోలీసుల ప్రకటన



**కొత్తగూడెం:** మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, పోలీసుల ఎదుట లొంగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల ఎదుట 86 మంది మావోయిస్టులు ఒకేసారి లొంగిపోయారు. పోలీసు బెటాలియన్ ఆఫీసులో కొత్తగూడెం మల్టీ జోన్1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో 86 మావోయిస్టులు లొంగిపోగా,. వీరిలో 20 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఏసీఎం సభ్యులకు అయితే ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పుల అందిస్తాం. పార్టీ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున అందిస్తామని స్పష్టం చేశారు. మల్టీ జోన్1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తాజాగా సీపీఐ మావోయిస్టుకు చెందిన 86 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరంతా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న 'ఆపరేషన్ చేయూత' కార్యక్రమంలో భాగంగా మావోయిస్టులు లొంగిపోయారు. వీరికి తక్షణ సాయం కింద రూ. 25వేలు అందజేయనున్నాం. ఆపరేషన్ చేయూతలో భాగంగా ఇప్పటివరకూ 224 మంది సరెండర్ అయ్యారు. వీరిలో ఇద్దరు డీవీసీఎంలు, 10 మంది ఏసీఎంలు, పీపీసీఎంలు, 25 మంది పార్టీ సభ్యులు, 74 మిలీషియా సభ్యులు, 23 ఆర్పీసీ సభ్యులు, 41 మంది డీకేఎంఎస్, ఏఎంఎస్ సభ్యులు, 31 సీఎన్ఎం సభ్యులు, 17 జీఆర్‌డీలు, ఒక కొరియర్ ఉన్నారు.

**మార్చిలో 64 మంది మావోయిస్టులు లొంగుబాటు**

గత నెలలో 64 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోయారు. తాజాగా మరోసారి భారీ సంఖ్యలో మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసేందుకు రావడం శుభపరిణామం. మావోయిస్టు పార్టీ లక్ష్యాలు, సిద్ధాంతాలను వదిలిపెట్టి మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోతున్నారు. ఛత్తీస్ గఢ్‌లో వరుస ఎన్ కౌంటర్లలో భారీగా మావోయిస్టులు చనిపోతున్నారు. దాంతో సరెండర్ అవుతున్న మావోయిస్టుల సంఖ్య భారీగా పెరుగుతోంది. దేశంలో యాంటీ మావోయిస్టు ఆపరేషన్ కొనసాగుతోంది. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టు రహిత దేశంగా భారత్‌ను తీర్చిదిద్దుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దేశంలో మావోయిస్టు ప్రభావిత జిల్లాలు ఇటీవల 12 నుంచి 6కి తగ్గినట్లు ప్రకటించారు.



# జపాన్ పర్యటనకు సీఎం రేవంత్


**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈనెల 15వ తేదీ నుంచి 22 వరకు జపాన్‌లో పర్యటించనున్నారు రేవంత్ రెడ్డి. ఈ మేరకు అధికారులు పర్యటన షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15వ తేదీన జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. ఎనిమిది రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్.. జపాన్‌లోని కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధిపై అధ్యయనం చేయనున్నారు. అలాగే, తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ కోసం జపాన్ సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు, అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిందిగా కోరే అవకాశం ఉంది.




# రైతులను వ్యాపారవేత్తలుగా మారుస్తాం

ట్రంప్ సుంకాల పెంపు నిర్ణయం మనకు అనుకూలమే: మంత్రి శ్రీధర్ బాబు

**మహా :** తెలంగాణలో రైతులను వ్యాపారవేత్తలుగా మారుస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను కోరారు. గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం ఆధ్వర్యంలో పార్క్ హయత్‌లో నిర్వహించిన ''ఇండియా - లాటిన్ అమెరికా, కరీబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్'' రెండో ఎడిషన్‌లో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు, ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను ఈ భేటీలో పాల్గొన్న పలు కంపెనీల ప్రతినిధులకు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారని తెలిపారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు.



ఆ పనికిమాలిన ట్రోఫీల కంటే

# ఈ చీర విలువైంది

అవార్డులపై కంగనా రనౌత్ సంచలనం

**మహా:** బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఎమర్జెన్సీ'. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం చివరకు మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. ప్రస్తుతం ఓటీటీ వేదికగా అందుబాటులో ఉన్న ఈ చిత్రంపై నిత్యానందం అనే వ్యక్తి ప్రశంసల వర్షం కురిపించాడు. ఇలాంటి పవర్‌ఫుల్ సబ్జెక్ట్‌ను ఎలాంటి బెరుకు లేకుండా రూపొందించిన కంగనను మెచ్చుకున్నాడు. ఆమెకు బహుమతిగా ఒక కాంచీవరం చీరను పంపినట్లు పేర్కొన్నాడు. అతడు రాసిన లేఖను ఇన్‌స్టా వేదికగా షేర్ చేసిన కంగన.. ఆ బహుమతి తనకు ఎంతో విలువైందన్నారు. ''ఎమర్జెన్సీ'ని రూపొందించినందుకు నేనొక అద్భుతమైన చీరను పొందాను. పనికిమాలిన ఆ ట్రోఫీల కంటే ఈ చీర ఎంతో ఉత్తమమైనది'' అని రాసుకొచ్చారు.

# ప్రతిపక్షాల అసత్యాలను తిప్పికొట్టాలి

కాంగ్రెస్ కు రక్షణ కవచంలా పని చేయాలి

యూత్ కాంగ్రెస్ సమావేశంలో టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, మహా :** పార్టీ కోసం నిరంతరం కష్టపడి పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నేతలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంపై ప్రతిపక్షాల అసత్యాలను, అవాస్తవాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సమావేశం శనివారం అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ సభ్యులు సంపత్ కుమార్ బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మహేష్‌కుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశం కుటుంబ సమావేశంలా ఉందన్నారు. 10 ఏళ్ళ పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం సృష్టించారని, ఫలితంగా ప్రస్తుతం కొన్ని ఇబ్బందులు, ఇక్కట్లు ఎదురవుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటన్నింటినీ శమర్థవంతంగా ఎదుర్కొంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ అభివృద్ధిపై ప్రచారంలో యూత్ కాంగ్రెస్ పాత్ర అనుకున్నంతాగ లేదని పెదవి విరిచారు. సోషల్ మీడియాలో యూత్ కాంగ్రెస్ అగ్రెసివ్ గా వెళ్లాల్సిన అవసరం ఉందని మహేష్ కుమార్ గౌడ్ అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియాపై యూత్ కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్ చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ నేతలు సైనికులంటూ ప్రభుత్వాభివృద్ధిపై ప్రచారంలో క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం అవ్వాలన్నారు. లోకల్ బాడీలో రాణించాలంటే ప్రజలతో సత్సంబంధాలు నెరపాల్సిన అవసరం ఉందన్నారు. జై బాపు, జై భీమ్ ,జై సంవిధాన్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. రాజీవ్ యువ వికాసంపై యువతలో యూత్ కాంగ్రెస్ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కుల గణన నిర్వహించి ఆదర్శంగా నిలిచామన్నారు. హెచ్ సీయూ భూములపై ప్రతి పక్షాలు ఏఐ టెక్నాలజీతో అసత్యాలను అనైతికంగా సోషల్ మీడియాలో ప్రచారం చేశాయని, ఇలాంటి వాటిపై యూత్ కాంగ్రెస్ వెంటనే రెస్పాన్స్ కావాల్సిన అవసరం ఉందని వివరించారు. హెచ్ సీయూ భూములపై వాస్తవికతను తెలియజేయాలని కోరారు.

# కుటుంబ సమేతంగా భద్రాద్రి రామయ్య పెళ్లికి సీఎం రేవంత్ రెడ్డి!

తొమ్మిదేళ్ల తర్వాత తలంబ్రాలతో సీఎం

**మహా :** పవిత్ర గోదావరి నది ఒడ్డున కొలువైన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించు కొని ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. గత నెల 30 వ తేదీన ప్రారంభమైన శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవాలు ఏప్రిల్ 12వ తేదీ వరకు కొనసాగనున్నాయి.ఈ నేపథ్యంలోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భద్రాచలం పర్యటన ఖరారు అయింది. ఉదయం భద్రాచలానికి తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,పయనం కానున్నారు. కుటుంబ సమేతంగా భద్రాద్రి రామయ్యను దర్శించుకోబోతున్నారు ఇక ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా భద్రాద్రి రాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించబోతున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎం వెంట పలువురు



మంత్రులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నేతలు అలాగే అధికారులు కూడా రానున్నారని తెలుస్తోంది. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యంలో పోలీసులు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తున్నారు.

# సన్నబియ్యం సందర్భం

**ఎన్నికల్లో రాజకీయపార్టీలు చాలా హామీలు ఇస్తాయి. కొన్ని నెరవేరుస్తాయి. కొన్ని అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులను బట్టి వెనక్కు తగ్గుతాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన మొట్టమొదటి పథకం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం హిట్టయింది. ఇపుడు సన్నబియ్యం పథకం సూపర్ హిట్టయిందన్న ఫీడ్ బ్యాక్ ప్రభుత్వానికి వస్తున్నది. నాడు ఎన్టీఆర్ కు 2రూపాయల కిలోబియ్యం పేరు తెచ్చిన తరహాలో ముఖ్యమంత్రికి సన్నబియ్యం రేవంతన్నగా పేరు వస్తున్నది. ఓవైపు హెచ్ సియు వివాదంలో.. ప్రభుత్వపెద్దలు, విపక్షాలు తలమునకలై ఉండగా, గ్రామాల్లో ప్రజలు సన్నబియ్యం సంతోషంలో ఉన్నట్లు కనబడింది. ప్రభుత్వం పబ్లిసిటీ చేయకున్నా లబ్దిదారులే పథకానికి ప్రచారకర్తలుగా మారారు. ఓవైపు సుప్రీం కోర్టులో ప్రభుత్వానికి ఇబ్బందికర వాతావరణం ఏర్పడగా, మంత్రివర్గ విస్తరణ ఎప్పటిలాగా వాయిదాపడింది. ముఖ్యమంత్రి జపాన్ పర్యటన నేపథ్యంలో ఈ నెలలో విస్తరణ అంశం తేలే అవకాశం కూడా లేదు. - తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సీఈవో. జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్**



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్



తెలంగాణలో ఇపుడు సన్న బియ్యం పంపిణీ పండుగ సాగుతోంది. సన్నబియ్యం సరఫరాతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థికభారం తగ్గినట్లవుతోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పథకాల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం హిట్టయింది. అయితే ఈ పథకం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతున్నా, ఇంటిపెద్ద పురుషులు ప్రత్యక్ష లబ్దిదారులు కాదు. రుణమాఫీ, సబ్సిడీ సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ వంటి పథకాలు అమలైనా.. సర్కారుకు మాత్రం సన్నబియ్యం పథకం మంచి పేరు తీసుకొచ్చింది. కుటుంబమంతా కలిసి భోజనం చేసే పథకం, పేదవారికి ఆర్థిక భారం తగ్గించిన పథకం కావడంతో ప్రతి ఇంటా సంతోషం కనబడుతోంది. నాడు ఎన్టీఆర్ కు 2రూపాయల కిలోబియ్యం పేరు తెచ్చిన తరహాలో ముఖ్యమంత్రికి సన్నబియ్యం రేవంతన్నగా పేరు తెస్తున్నదన్న ఫీడ్ బ్యాక్ గ్రామాల నుండి వస్తున్నది. ప్రజలు సంతోషం చూసి.. కాంగ్రెస్ క్యాడర్ కూడా గ్రామాల్లో పథకం మైలేజీని స్వంతం చేసుకుంటున్న వాతావరణం కనబడుతున్నది. ఓవైపు హెచ్ సియు వివాదంలో.. ప్రభుత్వపెద్దలు, విపక్షాలు తలమునకలై ఉండగా, గ్రామాల్లో ప్రజలు సన్నబియ్యం సంతోషంలో ఉన్నారు. మరోవైపు సన్నబియ్యం కాదని మోదీ బియ్యం అంటూ బిజెపి క్రెడిట్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. రేషన్ లో కేంద్రం వాటాను ఇటీవల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. పథకం, నిర్వహణ, నిర్ణయాలు అంతా రాష్ట్ర ప్రభుత్వానివే. రాష్ట్రం నుండి రూపాయి కేంద్రానికి వెళ్తే తిరిగి వచ్చేది ఎంత? అనే పంచాయతీలు ఉండనే ఉన్నాయి. దేశంలోనే తొలి సారిగా రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించింది. సన్నబియ్యం పథకంతో తమ ఇంట్లో వేయి నుండి 1300 ఆదా అవుతుందని ఓ మహిళ తెలిపింది. పూర్వ ప్రభుత్వంలా కాంగ్రెస్ పథకం ప్రారంభానికి ముందు సన్నద్ధత చేయడం లేదన్న అభిప్రాయం ఉంది. పథకం ప్రారంభించేరోజు అన్ని నియోజకవర్గాలు, అన్ని రేషన్ షాపుల ముందు కార్యక్రమానికి పిలుపునిస్తే ప్రభుత్వం, ప్రజల మధ్య మరింత అనుబంధం పెరిగేందని కాంగ్రెస్ నేతలు తర్వాత భావించారు.

> వాస్తవానికి 400 ఎకరాల భూముల విషయంలో గత ప్రభుత్వ విధానాలనే ఈ ప్రభుత్వం కొనసాగించింది. కానీ ఎఐ మాయ, సోషల్ మీడియా ఫేక్ ప్రచారాలు.. దేశంలో ఎపుడు ఎక్కడ జంతువులు, పక్షులు తిరిగినా, మరణించినా అవి కంచ గచ్చిబౌలిలోనే జరిగినట్లు అద్భుతాలు సోషల్ మీడియాలో క్రియేట్ చేశారు. ఈ మాయలో పెద్ద పెద్ద సెలబ్రిటీలు పడిపోయారు. సమంత, దియామీర్జా, రవీనాటాండన్ లాంటి వారు కామెంట్స్ చేశారు.

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పథకం పట్ల ప్రజల్లో స్పందన చూసి.. పేదోళ్ళ ఇండ్లకు వెళ్ళి సన్న బియ్యం భోజనం చూసి సంతోషం నింపుతున్నాడు. తర్వాత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రారంభించాడు. పథకాలను ప్రారంభించి.. దాని తాలూకు ప్రజల స్పందనను రిసీవ్ చేసుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వ తడబాటును, విపక్షాలు గుర్తించి పథకం మౌలికతత్వాన్నే పలు సందర్భాల్లో గందరగోళంలో పడేశాయి. సన్నబియ్యం పథకం కూడా ఎప్పటిలాగే ప్రభుత్వం ప్రారంభించినా.. ప్రజలు అనూహ్యంగా స్పందించారు. సన్నవడ్లకు రూ500 బోనస్ కూడా ఇలాంటిదే. రైతులు చాలా గ్రామాల్లో సంతోషపడ్డా ప్రభుత్వం దానిని అంత అనుకూలంగా మలుచుకోలేదు. సన్న వరి సాగు చేసిన రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ కింద రూ.1,206.44 కోట్లు చెల్లించడంతో రాష్ట్రంలో సన్నవరి సాగు పెరిగింది. గతంలో వరి వేస్తూఉరే అన్న ప్రభుత్వాల నుండి ఇపుడు వరి వేస్తే బోనస్ ఇస్తామన్న ప్రభుత్వం వరకు ప్రజల గమనంలో ఉన్నాయి. ఈ రేషన్ బియ్యం లబ్దిదారులు ప్రతి ఇంట్లో, ప్రతీ వాడలో ఉండడంతో లబ్దిదారుల సంతోషం చూసి స్థానిక కాంగ్రెస్ క్యాడర్ యాక్టివ్ అయ్యారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన ఘనత రేవంత్ సర్కారుదే. రాష్ట్రంలో నిరుపేదలందరికీ ప్రభుత్వం దాదాపు 40 లక్షల మందికి నూతన రేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ చేపట్టింది. దీంతో రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య కోటికి, లబ్దిదారుల సంఖ్య 3.10 కోట్లకు చేరనుంది. వీరందరికీ సన్నబియ్యం అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. నాణ్యత లేని దొడ్డు బియ్యంతో నిరుపేదలు కడుపునిండా భోజనం కూడా చేయలేకపోతున్నారు. దొడ్డు బియ్యంలో పోషకాహారం లేకపోవడం, అన్నం సరిగ్గా లేకపోవడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతుండడంతో వారు అప్పు చేసి బయట మార్కెట్లో సన్నబియ్యం కొనుక్కుంటున్నారు. మరోవైపు దిగువ, మధ్య తరగతి కుటుంబాలు బియ్యం తీసుకోకపోతే రేషన్ కార్డులు రద్దవుతాయనే భయంతో మొక్కుబడిగా దొడ్డు బియ్యం తీసుకుంటున్నారు. వీరిలో అధిక శాతం వాటిని అమ్ముకుంటున్నారు. అవి కోళ్లకు దానాలుగా ఉపయోగపడుతున్నాయి. ఇలా దొడ్డు బియ్యం వ్యవస్థ పక్కదారి పట్టడమే కాకుండా అక్రమంగా రీసైక్లింగ్ కూడా జరుగుతుండడంతో ప్రభుత్వ లక్ష్యం విఫలమైంది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సన్నబియ్యం పథకం మొత్తం ప్రజాపంపిణీ వ్యవస్థ స్వరూపాన్నే మార్చి వేసింది.

> గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని సమావేశంలో ప్రభుత్వ పెద్దలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే తీరుగా పాకిస్తాన్, చైనా సరిహద్దుల వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని సమావేశంలో చర్చ జరిగింది.

> నాడు ఎన్టీఆర్ కు 2రూపాయల కిలో బియ్యం పేరు తెచ్చిన తరహాలో ముఖ్యమంత్రికి సన్నబియ్యం రేవంతన్నగా పేరు వస్తున్నది. ఓవైపు హెచ్ సియు వివాదంలో.. ప్రభుత్వ పెద్దలు, విపక్షాలు తలమునకలై ఉండగా, గ్రామాల్లో ప్రజలు సన్న బియ్యం సంతోషంలో ఉన్నట్లు కన బడింది. ప్రభుత్వం పబ్లిసిటీ చేయకున్నా లబ్దిదారులే పథకానికి ప్రచారకర్తలుగా మారారు.

> సన్నబియ్యం పథకం కూడా ఎప్పటిలాగే ప్రభుత్వం ప్రారంభించినా.. ప్రజలు అనూహ్యంగా స్పందించారు. సన్నవడ్లకు రూ500 బోనస్ కూడా ఇలాంటిదే. రైతులు చాలా గ్రామాల్లో సంతోషపడ్డా ప్రభుత్వం దానిని అంత అనుకూలంగా మలుచుకోలేదు. సన్న వరి సాగు చేసిన రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ కింద రూ.1,206 కోట్లు చెల్లించడంతో రాష్ట్రంలో సన్నవరి సాగు పెరిగింది. గతంలో వరి వేస్తే ఉరే అన్న ప్రభుత్వాల నుండి ఇపుడు వరి వేస్తే బోనస్ ఇస్తామన్న ప్రభుత్వం వరకు ప్రజల గమనంలో ఉన్నాయి.

'రూ.1.90కే పేదలకు కిలో బియ్యం ఇవ్వాలని మొదట కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి భావించారు. ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో రూ.2 కిలో బియ్యం పథకాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారు. పేదలకు బియ్యం ఇచ్చేందుకు 1957లోనే రేషన్‌కార్డు దుకాణాలు ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ. ప్రజలకు ప్రభుత్వం రేషన్ బియ్యం ఇస్తోంది. అయితే ఉచితంగా వచ్చిన బియ్యాన్ని ప్రజలు రూ.10కి అమ్ముకుంటున్నారు. మిల్లర్లు వాటిని కొని రీసైక్లింగ్ చేసి మళ్లీ రూ.50కి అమ్ముతున్నారు. పేదల నుంచి రేషన్‌బియ్యాన్ని కొన్న మిల్లర్లు రూ. కోట్లలో దందా చేస్తున్నారు. ప్రజలు సన్న బియ్యానికే మొగ్గు చూపుతున్నారు. అందుకే ప్రజల ఆకాంక్ష మేరకు రేషన్‌కార్డులపై సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టాం ని ప్రభుత్వం ప్రకటించింది. సన్నబియ్యం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై రూ.3వేల కోట్ల అదనపు భారమైనా.. ప్రజల సంక్షేమం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్ నగర్ సభా వేదిక నుండి ప్రకటించారు. ఈ పథకం చరిత్రలో నిలిచిపోతుందని, ఎవరూ కాదనలేరని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే ప్రజలు పథకాన్ని హత్తుకున్నారు.

వారంలో సుప్రీం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి రెండు షాకులు తగిలాయి. ఒకటి హెచ్ సియు కు సంబంధించిన అంశం కాగా, రెండవది ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశం. హెచ్ సియు పై పర్యావరణ వేత్తలు, విద్యార్థులు, విపక్షాల ఆందోళనల నేపథ్యంలో సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. 16వ తేదీలోగా ప్రభుత్వాన్ని అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది. మరోవైపు ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంలోనూ సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. న్యాయవ్యవస్థ ఏం చేయలేదా? నాలుగేళ్ళు చూస్తూ ఉండాల్సిందేనా అంటూ న్యాయమూర్తి సంచలన ప్రశ్నలు సంధించారు. ఈ రెండు అంశాల్లో సుప్రీం ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. ప్రభుత్వం రెండు దశాబ్దాల పోరాటం తర్వాత 400 ఎకరాల భూమిని సాధించింది. అయితే ప్రభుత్వం చేసే ప్రతీ పనికి అడ్డుతగిలే ప్రక్రియ అంతిమంగా రాష్ట్రానికే నష్టం. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియ కొనసాగించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వేలకోట్ల విలువైన ప్రభుత్వరంగ సంస్థలను కూడా విక్రయించింది. తాము అధికారంలో లేము కాబట్టి వ్యతిరేకిస్తాం అన్న పంథాలో.. అధికారంలో కోల్పోయిన తర్వాత వ్యవహరించడం వల్ల ఎవరికి ఉపయోగం? గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.21వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు విక్రయించిందన్న వార్తలున్నాయి. తమ ప్రభుత్వ గొప్పతనం వల్ల నియోపోలీస్ ప్రాంతంలో ఎకరం వందకోట్ల ధర పలికిందని అసెంబ్లీలో కేటీఆర్ ప్రకటించారు. అవన్నీ వెనక్కు తీసుకునేందుకు ఇప్పటి ప్రభుత్వం ప్రయత్నం చేస్తే.. పరిస్థితి ఎలా ఉంటుంది? ఇవి రాష్ట్ర ప్రజల ప్రగతి, రాష్ట్రం పురోగతి కోరుకునే వారు చేసే పనులేనా? అన్నది ఆలోచించుకోవాలి. ఇక సోషల్ మీడియా ప్రభావాన్ని విపక్షాలు జోరుగా పెంచగా, ప్రభుత్వం ఆప్రవాహంలో కొట్టుకుపోతోందని, దీనిని కట్టడి చేయలేకపోతున్నారన్న అభిప్రాయాలు వినబడుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోకముందే.. అందుకు భిన్నమైన కౌంటర్లు, విపక్ష ప్రచార వ్యూహాలు, దాడి సోషల్ మీడియాలో మొదలైపోతోంది. దేశవ్యాప్తంగా ఈ ట్రెండ్ ఉండగా, తెలుగురాష్ట్రాల్లో ఇది అధికంగా కనబడుతోంది. మరి ప్రభుత్వం ఆరోగ్యకర వాతావరణం ఎలా తీసుకొస్తుందో చూడాలి.

> ఈ రేషన్ బియ్యం లబ్దిదారులు ప్రతి ఇంట్లో, ప్రతీ వాడలో ఉండడంతో లబ్దిదారుల సంతోషం చూసి స్థానిక కాంగ్రెస్ క్యాడర్ యాక్టివ్ అయ్యారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన ఘనత రేవంత్ సర్కారుదే. నాణ్యత లేని దొడ్డు బియ్యంతో నిరుపేదలు కడుపునిండా భోజనం కూడా చేయలేకపోతున్నారు. దొడ్డు బియ్యంలో పోషకాహారం లేకపోవడం, అన్నం సరిగ్గా లేకపోవడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతుండడంతో వారు అప్పు చేసి బయట మార్కెట్లో సన్నబియ్యం కొనుక్కుంటున్నారు. ఇలా దొడ్డు బియ్యం వ్యవస్థ పక్కదారి పట్టడమే కాకుండా అక్రమంగా రీసైక్లింగ్ కూడా జరుగుతుండడంతో ప్రభుత్వ లక్ష్యం విఫలమైంది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సన్నబియ్యం పథకం మొత్తం ప్రజాపంపిణీ వ్యవస్థ స్వరూపాన్నే మార్చి వేసింది.

> వారంలో సుప్రీం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి రెండు షాకులు తగిలాయి. ఒకటి హెచ్ సియు కు సంబంధించిన అంశం కాగా, రెండవది ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశం. హెచ్ సియు పై పర్యావరణ వేత్తలు, విద్యార్థులు, విపక్షాల ఆందోళనల నేపథ్యంలో సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. 16వ తేదీలోగా ప్రభుత్వాన్ని అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది. మరోవైపు ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంలోనూ సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. న్యాయవ్యవస్థ ఏం చేయలేదా? నాలుగేళ్ళు చూస్తూ ఉండాల్సిందేనా అంటూ న్యాయమూర్తి సంచలన ప్రశ్నలు సంధించారు. ఈ రెండు అంశాల్లో సుప్రీం ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

# హోమ్ టౌన్ (ఆహా) వెబ్ సిరీస్ రివ్యూ

## తెలుగు సిరీస్ గా వచ్చిన హోమ్ టౌన్.. 2003లో గ్రామీణ నేపథ్యంలో నడిచే కథ



ఈ మధ్య కాలంలో గ్రామీణ నేపథ్యంలోని కథలకు ముఖ్యంగా 1990 2000 ల నాటి కథలకు మంచి ఆదరణ లభిస్తోంది. శివాజీ వాసుకీ ప్రధాన పాత్రలుగా ఆ మధ్య వచ్చిన '90'స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్' సిరీస్ కి విశేషమైన స్పందన వచ్చింది. దాంతో అదే తరహాలో రూపొందిన 'హోమ్ టౌన్' సిరీస్ నిన్నటి నుంచి 5 ఎపిసోడ్స్ గా స్ట్రీమింగ్ అవుతోంది. '90స్ ' నిర్మాతల నుంచి వచ్చిన ఈ సిరీస్, అదే స్థాయిలో ఆడియన్స్ ను ఆకట్టుకోగలిగిందా ..లేదా అనేది చూద్దాం.

**కథ:** అది తెలంగాణ ప్రాంతంలోని 'హనుమంతుల గూడెం' అనే పల్లెటూరు. ఆ విలేజ్ లో ప్రసాద్ దంపతులు (రాజీవ్ కనకాల ఝాన్సీ) నివసిస్తూ ఉంటారు. వారి సంతానమే శ్రీకాంత్ ( ప్రజ్వల్) జ్యోతి (యాని). ఫొటో స్టూడియోపై వచ్చిన కొద్ది పాటి ఆదాయంతోనే ప్రసాద్ కుటుంబాన్ని నెట్టుకొస్తూ ఉంటాడు. తన కొడుకు తమ మాదిరిగా కష్టాలు పడకూడదని భావించిన ప్రసాద్, అతణ్ణి పై చదువుల కోసం విదేశాలకు పంపించాలని ఆశపడుతూ ఉంటాడు. ఆ దిశగా కష్టపడుతూ ఉంటాడు. జ్యోతి విషయానికి వచ్చేసరికి, మంచి సంబంధం చూసి పెళ్లి చేసి పంపించాలనే ఆలోచనలో ప్రసాద్ ఉంటాడు. అయితే జ్యోతికి పై చదువులు చదువుకోవాలని ఉంటుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలిసి ఆ మాటను పైకి చెప్పలేకపోతుంది. ఎప్పుడు చూసినా జగదీశ్ శాస్త్రి అనే ఫ్రెండ్స్ తో తిరిగే శ్రీకాంత్, చదువు విషయంలో ఎప్పటికప్పుడు వెనకబడుతూ ఉంటాడు. సినిమా డైరెక్టర్ కావాలనే కోరిక అతనిలో బలంగా ఉంటుంది. తన మనసులోని మాటను తండ్రికి చెప్పడానికి భయపడిన శ్రీకాంత్, చదువు విషయంలో తల్లిదండ్రులను మోసం చేస్తూ వస్తుంటాడు. అది తెలియని ప్రసాద్ అతణ్ణి విదేశాలకు పంపించడానికి తగిన ఏర్పాట్లు చేస్తూ ఉంటాడు. అతను తన కొడుకును విదేశాలకు పంపించగలుగుతాడా? అనుకున్నట్టుగా జ్యోతి పెళ్లి చేయగలుగుతాడా? ఒక మధ్యతరగతి తండ్రిగా అతను సక్సెస్ అవుతాడా? అనేది మిగతా కథ.

**విశ్లేషణ:** ప్రతి తల్లిదండ్రులు తమలా తమ పిల్లలు కష్టాలు పడకూడదని భావిస్తారు. వాళ్లు విదేశాలలో పై చదువులు చదవాలని కలలు కంటారు. ఆ కలలు నిజం చేసుకోవడానికి కష్టాలు పడతారు. అయితే తమ పిల్లలకు ఏ రంగంలోకి వెళ్లాలని ఉంది? తమ ఆశయం నెరవేర్చే దిశగా అడుగులు వేయాలనే ఆలోచన వాళ్లకి ఉందా అనే ఆలోచన మాత్రం చేయరు. అలాగే అత్తవారింటికి వెళ్లే అమ్మాయికి పై చదువులు దండగనే ఉద్దేశంతో ఉంటారు. అలాంటి ఒక అంశం చుట్టూ తిరిగే కథనే ఇది. ఒక వైపున తల్లిదండ్రుల దృష్టికోణం ..మరో వైపున టీనేజ్ పిల్లల ఆలోచనలను కలుపుకుని ఈ సిరీస్ కొనసాగుతుంది. అప్పటివరకూ సరైన పునాదులు లేని విద్యతో తరగతులు దాటుకుంటూ వచ్చిన పిల్లలు, కొత్తగా వస్తున్న సాంకేతిక నైపుణ్యాన్ని అందుకోలేక ఇబ్బందులు పడుతున్న తీరును చూపిస్తూ ఆలోచింపజేసిన దర్శకుడు .. అక్కడే సున్నితమైన హాస్యాన్ని ఆవిష్కరించాడు. ఎక్కువ పాత్రల జోలికి వెళ్లకుండా .. పరిమితమైన పాత్రలతోనే ఆసక్తికరమైన డ్రామాను నడిపించాడు. దర్శకుడు కథను సిద్ధం చేసుకున్న తీరు .. సరదాగా కథనాన్ని నడిపించిన విధానం ఆకట్టుకుంటాయి. ప్రధానమైన పాత్రలను మలచిన తీరు .. ఆ పాత్రలను ఆడియన్స్ కి కనెక్ట్ చేసిన తీరు మెప్పిస్తాయి. ఆ కాలంలోకి ఆడియన్స్ ను తీసుకెళ్లాలనే దర్శకుడి ప్రయత్నం ఫలించిందనే చెప్పాలి. మొదటి నాలుగు ఎపిసోడ్స్ కథను తాపీగా నడిపించిన దర్శకుడు, చివరి ఎపిసోడ్ లోనే పూర్తి కథను చెప్పేయాలని హడావిడిపడినట్టుగా అనిపిస్తుంది.

**ముగింపు:** గ్రామీణ నేపథ్యంతో కూడిన కథ ..సహజత్వంతో కూడిన సన్నివేశాలు ఈ సిరీస్ కి ప్రధానమైన బలం

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం. ఐ.పి.యస్**



**కరీంనగర్, మహా:** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

## ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కంది మౌనా శ్రీనివాస రెడ్డి





**ఆదిలాబాద్, మహా :** శ్రీరామ నవమి ఉత్సవాలతో పాటు పలు ఆలయాల వార్షికోత్సవాలతో ఆదిలాబాద్ జిల్లాలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. శనివారం భోరజ్ మండలం మాండగడ గ్రామంలో శ్రీ మురళీ కృష్ణ ఆలయం ప్రథమ వార్షికోత్సవం కన్నుల పండగగా జరిగింది.ఈ ఉత్సవాలలో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆధ్యాత్మిక ప్రవచన కర్త కృష్ణానంద గురించి తెలిసినా ఆయన ప్రవచనాలు ప్రత్యక్షంగా వినడం ఇదే తొలిసారని దైవ ప్రవచనం అమృతం లాంటిదన్నారు. కృష్ణ భక్తిలో ఎంత ఆనందముంటుందో జై గిరిధారి భక్తులను చూస్తూ అర్ధమవుతుందన్నారు. తాను ఇక్కడకు రావడం ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని తరించడం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,మహిళా నాయకురాలు దేశెట్టి ప్రభావతి,గ్రామ తాజా మాజీ సర్పంచ్ సైపట్ మహేందర్,గ్రామ నాయకులు నర్ర విట్టల్,ముక్కెర సంతోష్,మామిడి వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,హిరాజ్,నాయకులు అల్లూరి భూమ రెడ్డి,బత్తుల శ్రీనివాస్,ముడుపు ప్రశాంత్ రెడ్డి,బూర్ల శంకరయ్య,దాసరి ఆశన్న తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

**వరంగల్, మహా:** షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఎల్ బి కళాశాల లోని జయ సేన మెమోరియల్ ఆడిటోరియం లో శనివారం నిర్వహించిన డా.బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ హాజరై ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, డి ఆర్ డి ఓ కౌసల్య, జడ్ పి సిఈఓ రామ్ రెడ్డి, జిల్లా ఎస్ సి సంక్షేమ అధికారి భాగ్య లక్ష్మి, వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## నేటి యువతకు స్ఫూర్తి బాబు జగ్జీవన్ రామ్






- నవభారత నిర్మాణంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర
- సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలి
- బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పలువురు వక్తలు

**కరీంనగర్, మహా:** స్వాతంత్ర పోరాటంలోనూ నవభారత నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించిన సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కరీంనగర్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా లో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ చౌరస్తాలో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చిన్న వయసులో కేంద్ర మంత్రివర్గంలో అనేక పదవులు చేపట్టిన బాబు జగ్జీవన్ రామ్ భారత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. చదువు ద్వారానే జగ్జీవన్ రామ్ అంతటి కీర్తి సంపాదించారని, ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని సూచించారు. ముఖ్యంగా యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ సామాజిక న్యాయానికి, భారత అభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ పోరాటం గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అన్ని వర్గాల వారి హక్కులను ఆయన కాపాడారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి నాంది పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్వర్, ఎస్సీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు, ప్రజాసంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసిన



**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని పొడిచేడు గ్రామానికి చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు తిరుమలగిరి మండలంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో స్థానిక శాసనసభ్యులు, మందుల సామేలు, చేతుల మీదగా అందజేశారు. లబ్దిదారులు, గూడపూరి దశరథ, 48000, అంబటి బలరాములు, 11000/ వీరితో పాటు మోత్కూర్ మండలం మొత్తం 36 మందికి గాను, 964000, రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, గుర్రం లక్ష్మి నర్సింహా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, గుండగోని రామచంద్రు గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలిపెద్ది మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి, మందుల సురేష్, అన్నెపు నర్సింహా, కోమటి జనార్ధన్ ,స్వామిరాయుడు, శేఖరా చారి, మజీద్,వనం స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**రంగారెడ్డి జిల్లా, మహా:** సన్న బియ్యం పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఉదయం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని మరియు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో, అబ్దుల్లాపూర్ మెట్ మండలం కేంద్రంలో రేషన్ షాపుల వద్ద ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, డీఎస్ఓ శ్రీనివాసరావుతో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలనేది ప్రజా ప్రభుత్వం ఉద్దేశం అని, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, మహాలక్ష్మి, గృహ జ్యోతి, 500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా వంటి పథకాలను అందిస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి కాబట్టే, ప్రజలు సంతోషంగా ఉండాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి లభించాలని సన్న బియ్యం అందజేయాలని అధికారులను డీలర్లను సూచించారు. 500 రేషన్ కార్డులతో ఒక దుకాణం ఏర్పాటు... ఐదు నుంచి 700 రేషన్ కార్డులతో ఒక రేషన్ దుకాణం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ఇది పూర్తిగా కంప్యూటర్ విధానంతో కలిగి ఉంటుందని ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా లబ్ధిదారులకు లబ్ధి చేకూరేలా ఉంటుందని వెల్లడించారు. ప్రస్తుతం 1000 నుంచి 1200 కార్డులకు ఒక దుకాణం ఉందని, దీంతో డీలర్లకు పనికి మించిన భారంగా ఉండేదని, ఇకనుంచి పరిస్థితులు పూర్తిగా మారనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్వోలు సునీత రెడ్డి, సుదర్శన్ రెడ్డిలతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్లు కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, చిలుక మధుసూదన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ ఏదుల పాండురంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి భూపతిగళ్ల మహిపాల్, రాష్ట్ర మహిళా నాయకురాలు, మాజీ ఎంపీపీ జయమ్మ, మాజీ కౌన్సిలర్ నీళ్ల భాను గౌడ్, రాష్ట్ర నాయకులు ఇసి శేఖర్ గౌడ్, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

### బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



**ఆదిలాబాద్, మహా :** బాబు జగ్జీవన్ రామ్ ఒక దళిత నేతగా ఉప ప్రధానిగా కేంద్రమంత్రిగా దేశంలోని బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం ఎంతో కృషి చేసిన నాయకుడు అని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆదిలాబాద్ పట్టణంలోని జగ్జీవన్ రామ్ చౌక్ లో గల ఆయన విగ్రహానికి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.హరిత విప్లవానికి నాంది పలికి దేశంలో వ్యవసాయరంగంలో ఆధునిక సంస్కరణలు చేసిన మహానుభావుడని కొనియాడారు.ఇలాంటి మహానీయుల జయంతి వర్ధంతుల ను ఘనంగా నిర్వహించి వారి చేసిన సేవలను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,ఐ.ఎన్.టి.యూ.సి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్,తాజా మాజీ కౌన్సిలర్ బండారి సతీష్,నాయకులు బూర్ల శంకరయ్య,దాసరి ఆశన్న,యెల్టి భోజా రెడ్డి,సుధాకర్ గౌడ్,కందుల సుకేందర్,రమేష్,ఎల్మ రామ్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కి నివాళులు

- జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి
- గొప్ప నాయకత్వ గుణాలు కలిగి నాయకుడు
- సమాజం కోసం అపారమైన కృషి చేసిన మహానుభావుడు
- జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా, మహా:** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని, స్థానిక నాయకులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పుష్పార్చన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గొప్ప నాయకత్వ గుణాలు కలిగి ఉన్న నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ భారత సమాజంలో సామాజిక న్యాయం స్థాపనకు అపారమైన కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. ఆయన చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సామాజిక సమానత్వానికి, పేదల అభ్యున్నతికి పాటుపడిన బాబు జగ్జీవన్ రామ్ జీవితం, భావితరాలకు ప్రేరణగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కంబాలపల్లి భరత్ కుమార్, మాజీ ఎంపీపీ కృపేష్, మాజీ ప్రజాప్రతినిధులు ఆకుల యాదగిరి, చిలకల ముగ్గు రాములు, యాచారం రవీందర్, పాచ్చ భాష, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ్రు దయానంద్, కొండ్రు ప్రవీణ్, జర్కొని రాజు, మడుపు శివసాయి, పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ శ్రద్ధాంజలులు ఘటించారు.

### రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన సర్వేయర్లు



**ములుగు, మహా :** భూ భారతి చట్టంలో లైసెన్సుడ్ సర్వేయర్ లకు గుర్తింపు, ఉపాధి కల్పించినందుకు హర్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ములుగు జిల్లా లాండ్ రికార్డ్స్ లైసెన్సుడ్ సర్వేయర్ల అసోసియేషన్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి లాండ్ రికార్డ్స్ లైసెన్సుడ్ సర్వేయర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యతన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్.ఓ.ఆర్, భూభారతి నూతన చట్టంలో రిజిస్ట్రేషన్ కు ముందు మ్యాపు తప్పనిసరి చేసి, భూభారతి చట్టంలో లైసెన్సుడ్ సర్వేయర్స్ కి ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, మాకు అన్నివిధాలుగా సహకరించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, సర్వేయర్ల రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవం

- అణగారిన తరగతుల అభివృద్ధికి ఎనలేని సేవలు
- స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**రంగారెడ్డి జిల్లా, మహా:** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి గారు మాట్లాడుతూ--- బాబు జగ్జీవన్ రామ్ మహోన్నత వ్యక్తిత్వం కలిగినవారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అర్పించిన మహానుభావులు. గొప్ప స్వాతంత్య్ర సమరయోధుడు, పరిపాలన నిపుణుడు ఆయన, జాతీయ నాయకుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేస్తూ అణగారిన తరగతుల అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారు. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు---సింగల్ విండో చైర్మన్లు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు---కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, చిలుక మధుసూదన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఏదుల పాండురంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి భూపతిగల్లా మహిపాల్, గడ్డ మల్లయ్య గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు, మాజీ ఎంపీపీ జయమ్మ, మాజీ కౌన్సిలర్ నీళ్ల భాను గౌడ్, రాష్ట్ర నాయకులు ఇసి శేఖర్ గౌడ్, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ సల్మాన్, పి రమేష్, భరత్ కుమార్ రెడ్డి, బెదిరి సికిందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళా నాయకురాలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్, మహా:** తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా పోస్టరును జిల్లా కలెక్టర్ సత్య శారదా... వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితర నాయకులతో మంత్రి కొండా సురేఖ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టరును విడుదల చేస్తూ మంత్రి మీడియాతో మాట్లాడారు. వరంగల్ జిల్లా యువతీ యువకు లందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి





**రంగారెడ్డి జిల్లా, మహా:** అసమానతలు లేని సమాజం కోసం బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని సమాజంలో అసమానతలు రూపుమాపడానికి, ఆయన చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మంచాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... జీవితమంతా సమసమాజ స్థాపన కోసం కృషిచేసిన మానవతావాది బాబూజీ అని కొనియాడారు. సామాజిక వివక్ష, అసమానతలు లేని ప్రజాస్వామ్య సమాజ నిర్మాణం కోసం ఆయన కృషి చేశారన్నారు. భారత స్వరాజ్య ఉద్యమంలోనూ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా జగ్జీవన్ రామ్ భారత దేశ నిర్మాణంలో స్ఫూర్తి వంతమైన సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల సహకారం సంఘం చైర్మన్ వెదిరే హనుమంతురెడ్డి, ఇబ్రహీంపట్నం ఏఎంసి డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, సహకార సంఘం డైరెక్టర్లు జెనిగే వెంకటేష్, రమేష్, మాజీ సర్పంచ్ చీమల జంగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీలు ఎడమ నరేందర్ రెడ్డి, పల్లాటి జయానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు హరికిషన్ రెడ్డి, గుడిమల్ల చంద్రయ్య, ఏర్పుల రాజు, లొంగారి మల్లేష్, మార సురేష్, కందకట్ల జైపాల్ రెడ్డి, గ్యార పోచయ్య తదితరులు పాల్గొన్నారు

### పోలీస్ కమిషనరేట్ లో డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**హన్మకొండ, మహా:** డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం తపించిన బాబు జగ్జీవన్ రాం విద్యార్థి దశ నుంచే కుల వివక్షపై పోరాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో, స్వాతంత్ర్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని, ఆయన దళితుల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం పోరాడారని సీపీ తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన వారిలో డీసీపీలు షేక్,సలీమా, అంకిత్ కుమార్, అదనపు డీసీపీ రవి కుమార్ తో పాటు ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది, ఉన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రాం



**ములుగు, మహా :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి అని, మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతిని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవి చందర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే పలు వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి స్వాతంత్రం రాకముందే భారత ఉప ప్రధానిగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలో హరితవిప్లవం,భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో ఎనలేని కృషి చేశారని, 1974 సంవత్సరంలో కరువు ఏర్పడడంతో ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకశాఖను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ చిన్నతనం నుండే వెనుకబడిన ప్రాంతాల్లో పర్యటిస్తూ వివిధ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన హానీయుడని, మొదటి తరుణంలోనే దేశానికి ఉప ప్రధానిగా పనిచేశారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ఎస్సీ కార్పొరేషన్ తుల రవి, ఎస్సీ డెవలప్మెంట్ లక్ష్మణ్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపీడీవో రామకృష్ణ, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### రజనీకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా



**పరకాల, మహా:** హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూదమల్ల రజినీకాంత్ కొద్దిరోజుల క్రితం మృతిచెందడం జరిగింది.శనివారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రజినీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రజినీకాంత్ బీ ఆర్ ఎస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి ఆయన కుటుంబానికి అండగా ఉంటామని మాజీ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ



**వరంగల్, మహా:** జిడబ్ల్యూఎంసి పరిధిలోని 26వ డివిజన్ లో శనివారం బల్దియా ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో నిర్మించే సిఖ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ మాత్యులు కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు సిఖ్ సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. తదనంతరం 27వ డివిజన్లో 30 లక్షల రూపాయల బల్దియా జనరల్ ఫండ్ నిధులతో నిర్మించే కూరగాయల మార్కెట్ ఓపెన్ షెడ్ పనులకు, అలాగే 42 వ డివిజన్ రంగశాయిపేట లెనిన్ నగర్ లో రూ 22 లక్షలస్పెషల్ డెవలప్మెంట్ నిధులతో నిర్మించే అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మార్వోలు, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ముఖ్య నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## బాబు జాగ్జీవన్ రామ్ 117వ జయంతి

- సమాజం కోసం పాటుపడిన బడుగు, బలహీన వర్గాలనేత
- ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు



**రంగారెడ్డి జిల్లా, మహా:** ఆమనగల్ పట్టణ కేంద్రం లోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో భారత దేశ మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. సమాజం కోసం పాటుపడిన బడుగు, బలహీన వర్గాలనేత బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఆదర్శ నేత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వస్పుల జంగయ్య, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, అబ్దుల్ ఖాదర్, అలిమ్, సోషల్ మీడియా దేవరసెట్టి మహేష్, కాంగ్రెస్ నాయకుడు శ్రీను నాయక్, ఎన్ఎస్ యుఐ ఫరీద్, ఎంగలి ప్రసాద్, ఖాదర్ ఖాద్రి, పులికంటి మైసయ్య, వాటర్ బాబా, గాజుల సురేష్, కిషన్, రఫీ, మోహిన్, అబేద్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**ములుగు, మహా :** మొక్కజొన్న పంటలు వేసి నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ ఆదేశించారు. శనివారం ఆయన ములుగు జిల్లా పరిధిలోని వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ అమాయక గిరిజనులను ఆలుసుగా చేసుకొని కొన్ని కంపెనీల యజమానులు నకిలీ విత్తనాలు సరఫరా రైతులకు నష్టం కలిగించారన్నారు. విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యాజమాన్యాలు నకిలీ విత్తనాలను పంపించేసింది వాస్తవమేనని ఒప్పుకొని నేటి వరకు నష్టపరిహారం చెల్లించుకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, ఎమ్మార్వో లక్ష్మి రాజనర్సు , జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, రైతులు, ఆయా సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## కొట్టు రామకృష్ణ కుటుంబానికి బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన



**హుజూర్ నగర్, మహా:** హుజూర్ నగర్ పట్టణంలోని18 వార్డుకు చెందిన కొట్టు రామకృష్ణ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందని గమనించిన 18 వ వార్డు ఇన్చార్జి పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువులుపంపిణీ చేసి తన దాతృత్వాన్నిచాటుకున్నారుఇట్టి కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీఎండి.అజీజ్ పాషా మాట్లాడుతూ 18 వ వార్డు ప్రజలు ఏ ఇబ్బందుల్లో ఉన్న ఏదైనా సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ మంత్రి ఉత్తమ్ అండదండలతో జక్కుల మల్లయ్య ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలందరూ ఆయనకు తోడుగా ఉండాలని అలాగే రామకృష్ణ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అవార్డు ప్రజలు,కుటుంబ సభ్యులు సమ్మెట సుబ్బరాజు, కోల మట్టయ్య, జింజి రాల సైదులు,జక్కుల నవీన్,అరుణ ఊర్మిళ,శ్రావణి,భవాని,శేఖర్ భువనేశ్వరి,కనకారావు,గోపి,శివతదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శిగా లిక్కి వెంకటరెడ్డి నియామకం



**వరంగల్,మహా:** వరంగల్నగరం 23వడివిజన్లోని కొత్తవాడ రేషన్ షాపు నెంబర్. 227 డీలర్ గుడిబోయిన గోపాల రావు షాపులో మంత్రి వర్యులు కొండా సురేఖ ఆదేశాను సారం సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రాంభించిన చిప్ప వెంకటేశ్వర్లు నేత టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తో కలిసి 23 వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, గుడిబోయిన మణి మాజీ కార్పొరేటర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు నేత మాటాడుతూ దేశంలోనే చారిత్రాత్మకం ఈ సన్న బియ్యం పంపిణి కార్యక్రమం అని పేదల ఆకలి తీర్చుటకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆలోచన ప్రతి పేదల ఆకాలి తీర్చుతుందని అన్నారు. గత పాలకులు దొడ్డు బియ్యం ఇచ్చి ఎవరు తినకుండా చేశారని అవి రేషన్ దారులు అమ్ముకుని డబ్బులు తీసుకోవడం జరిగేదని వాటిని మిల్లర్లు పక్క దారి పట్టించారని అన్నారు. సబ్సిడీ రూపేణా ఖజానా కాళీ అయ్యేది పేదల కడుపులు నిండకపోయేదని అన్నారు. కానీ ఇప్పుడు ప్రజలందరూ కూడా సన్నబియ్యం తీసుకుని ఆనందం వ్యక్త పరుస్తున్నారు అని అన్నారు. పేదలకి పొయ్యి కిందికి సబ్సిడీలో గ్యాస్ వండుకోవడానికి సన్న బియ్యం ఇస్తున్నందుకు ప్రజలందరూ ప్రజా ప్రభుత్వాన్ని దీవిస్తున్నదుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## ఏటూరునాగారం అడ్డాగా..పశువుల మాఫియా

■ యథేచ్ఛగా తరలిపోతున్న పశు సంపద.. వాహనాలకు ఎస్కార్ట్ గా కార్లు





**ఏటూరునాగారం, మహా:** ములుగు జిల్లా ఏటూరు నాగారం అడ్డాగా పశువుల అక్రమ మాఫియా రెచ్చిపోతోంది. నానాటికి తరలిపోతూ పశు సంపద తరిగిపోతుంది .ఇటీవల కాలంలో విపరీతంగా పశువుల అక్రమ రవాణా పెరిగింది. ప్రధానంగా ములుగు జిల్లా ఏటూరు నాగారం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మీదుగా గోదావరి తీరం వెంబడి సాగుతున్న కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం ఇది. దీని అంతటికి కారణం చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అక్రమార్కుల నుంచి పెద్ద మొత్తంలో ముడుపులు దండుకుంటున్నట్లుగా తెలుస్తోంది. కొన్నిసార్లు పోలీసులు అటవీ అధికారులు కంటపడకుండా ఉండేందుకు కొత్త మార్గాలు అన్వేషిస్తున్నారు కర్కశ ముఠాలు. సమ్మక్క సాగరం తుపాకులగూడెం బ్యారేజ్,మణుగూరు మల్లేపల్లి, చినరాయిగూడెం మీదుగా రాత్రి సమయాల్లో అవతలకి దాటించి భూపాలపల్లి ,భద్రాద్రి జిల్లాలోని కొన్ని గ్రామాల్లోకి తరలించి వాహనాల్లో లోడ్ చేసుకుని హైదరాబాద్ తరలిస్తున్నారు .గోదావరి ఫెర్రీ పాయింట్లను ప్రధాన ఆధారంగా చేసుకొని అక్రమ పశువుల రవాణా యథేచ్ఛగా సాగుతోంది.

**వాహనాల్లో కుక్కుతున్నారు**

మూగ జీవాలనే కనీస జాలి కూడా లేకుండా ఒకదానిపై ఒకటి మెదలడం కూడా రాకుండా వాహనాల్లో లోడ్ చేసి తరలిస్తుంటారు. బొలెరో వాహనాల్లో 10 నుంచి 15 పశువుల చొప్పున కుక్కి తరలిస్తారు. కొన్ని సంధర్భాల్లో డీసీఎం వాహనాల్లో అమానవీయంగా హింసిస్తూ లోడ్ చేసుకుని పశువులను తరలిస్తున్నారు. వాహనాల్లో లోడ్ చేసే క్రమంలో అవసరమనుకుంటే కాళ్ళు విరుస్తున్నట్లుగా తెలిసింది. ఇంత క్రూరంగా అన్నదాతల ఆపద్బాంధవులను అక్రమంగా కబేలాలకు తరలిస్తుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం నిద్ర నటిస్తోంది.

**ఛత్తీస్ ఘడ్ టు హైదరాబాద్**

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని వివిధ గ్రామాల నుంచి పశువులను అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి పశువులను మన రాష్ట్ర సరిహద్దులోని వాజేడు, వెంకటాపురం, చర్ల,మణుగూరు మండలాలకు చెందిన పలు గ్రామాల్లో గానీ అటవీ ప్రాంతాల్లో గాని నిలువ చేస్తారు. కొన్ని పశువులు పోగైన తరువాత వాహనాల్లో లోడ్ చేసుకొని మార్కెట్ కు తరలిస్తారు. ప్రధానంగా ఇలా కొనుగోలు చేసిన పశువులను హైదరాబాదులోని కబెలాలకు తరలిస్తున్నట్లుగా తెలుస్తుంది. కొనుగోలు చేసిన పశువులను దారి వెంట తోలుకు వస్తున్న క్రమంలో ఏమైనా రోడ్డు వెంట వెళ్లే మేత మేసే పశువులు కనిపిస్తే వాటిని సైతం గుంపుతో కలుపుకొని తీసుకు వెళుతున్నట్లు సమాచారం.

**ఎస్కార్ట్ గా కార్లు**

పశువులను గతంలో పెద్ద పెద్ద వ్యానలతో పాటు మినీ వ్యానలను(బొలెరో) రవాణా చేస్తున్నారు. ములుగు జిల్లా జంగాలపల్లి, మల్లంపల్లి ఏటూరు నాగారం మండలం రామన్నగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, మణుగూరు వరంగల్ పరకాల తదితర ప్రాంతాల నుంచి పశువుల వ్యాపారులు ముఠాలుగా ఏర్పడి డీసీఎం వాహనదారులది ఒక ముఠా, బొలెరో వాహనదారులది ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఏటూరునాగారం మండలానికి చెందిన ఓ వ్యక్తి పశువుల అక్రమ రవాణాకు ఏకంగా ఐదు బొలెరో వాహనాలు కొనుగోలు చేసి ఇదే దందాను కొనసాగిస్తున్నారని సమాచారం. పశువుల మాఫియపై జిల్లా ఉన్నతాధికారులు అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## ఘనంగా డా" బాబుజగ్జీవన్ రావు 118 వ జయంతి

**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్, దాసరి తిరుమలేష్, ఆధ్వర్యంలో మోత్కూర్ లోని బాబూ జగ్గిజీవన్ రావు, విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మున్సిపల్ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఆర్ఎస్ఎస్ మాజీ అధ్యక్షులు, కొండ సోంమల్లు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి, గజ్జి మల్లేష్, జిల్లా నాయకులు, మర్రి అనిల్, మాజీ సర్పంచ్, బయ్యని పిచ్చయ్య,చేతరాశి వెంకన్న, జంగ శివ, జిట్ట సాయికుమార్, దాసరి నరేష్, దాసరి నవీన్ కుమార్, అన్నందాసు విద్య సాగర్, కూరెళ్ళ రమేష్, చుక్క అశోక్, బందేల శ్రీను, కందుకూరి సురేష్, కూరగాయల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలపై అప్రమత్తంగా ఉండాలి

**హుజూర్ నగర్,మహా:** మఠంపల్లి మండలంలోని కృష్ణ తండా గ్రామంలో శనివారం మఠంపల్లి మండల పోలీస్ లు సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ఎస్సై బాబు ఆధ్వర్యంలో శనివారం రాత్రి మూఢనమ్మకాలపై కళాజాత చే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజూర్నగర్ సిఐ చరమందరాజు పాల్గొని మాట్లాడుతూ మూఢనమ్మకాలు, మద్యపానం,రోడ్డు ప్రమాదాలు,సమాజంలో జరిగే నేరాల పైన ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అందుకోసమే ఈ కనువిప్పు కార్యక్రమం పోలీసు కళాబృందం వారిచే నిర్వహించడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పోలీస్ సిబ్బంది,పోలీస్ కళాజాత బృందం,నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు



**హన్మకొండ, మహా:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం నుండి నెల రోజుల పాటు 30 సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా మీటింగ్ ర్యాలీలు, ఊరేగింపులను నిర్వహించడం నిషేధించబడ్డాయి. అలాగే ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని, అలాగే వృద్దులు, రోగులతో పాటు, విధ్యార్థుల చదువులను దృష్టిలో పెట్టుకోవడంతో పాటు , శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్లను వినియోగించడంపై నిషేధాన్ని కోనసాగించడం జరుగుతుందని. ఎవరైన తప్పని పరిస్థితులలో మైక్లను ఏర్పాటు చేయాలనుకునే వారు తప్పని సరిగా సంబంధిత ఏసిపి అధికారుల నుండి తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని మైక్ కేవలం ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు మాత్రమే వినియోగించు కోవాలని ఎట్టి పరిస్థితుల్లో రాత్రి సమయాల్లో మైకులను వినియోగించరాదని, అలాగే హస్పటల్స్, విద్యాలయాలకు వంద మీటర్ల పరిధిలో మైకులను ఏర్పాటు చేయరాదని, ఈ నిషేధ ఉత్తర్వులు తేది 060425 నుండి తేది 050525 వరకు అమలులో ఉంటాయని, ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం సన్న బియ్యం పంపిణీ పథకం



**జనగామ, మహా:** పేద ప్రజల కడుపు నింపే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని నిరూపించారాని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. జఫర్ గడ్ మండలం రఘునాథపల్లి, కునూరు, కొనాయిచలం, జఫర్ గడ్, తీగారం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రాష్ట్రంలో పేదవాళ్ళు, పెద్దవాళ్ళు అనే తేడా లేకుండా అందరూ ఒకే రకమైన బియ్యం తినాలి అనే ఆలోచనతో దేశ చరిత్రలోనే చరిత్రత్మకమైన నిర్ణయం తీసుకున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అభివర్ణించారు.

## తెలంగాణ స్టేట్ ఆర్ట్ గ్యాలరీకి సాగంటి మంజుల చిత్రం ఎంపిక



**హనుమకొండ, మహా :** ప్రముఖ చిత్రకారుడు , శిల్పి ఏలూరి శేషబ్రహ్మం కాకతీయ శిల్ప సంపద గురించి తెలుసుకోవడానికి నిర్వహించిన కాకతీయ టెంపుల్ స్కెచింగ్ స్టడీ టూర్ లో సుమారు రెండు తెలుగు రాష్ట్రాల నుండి 60 మంది ఆర్టిస్టులు పాల్గొనగా... వారు వేసిన వందల చిత్రాల నుండి ఎంపిక కాబడిన చిత్రాలతో ఈ నెల 12 నుండి 14 తేదీల వరకు హైదరాబాద్ మాదాపూర్ లోని తెలంగాణ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో నిర్వాహకులు ప్రదర్శన ఏర్పాటు చేయబోతున్నారు. హనుమకొండ గోపాలపురానికి చెందిన చిత్రకారిణి, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల వేసిన చిత్రం హైద్రాబాద్ లో జరిగే ప్రదర్శనకు ఎంపిక అయింది... ఆమె వేసిన చిత్రం మూడు రోజుల పాటు ప్రదర్శనలో ఉంచనున్నారు.

# సన్న బియ్యం పంపిణీ.. దేశానికే ఆదర్శం

■ పేద ప్రజల పక్షాన నిలిచే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ



**వరంగల్, మహా:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ కలిసి గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27, 32వ డివిజన్ల తో పాటు వరంగల్ తూర్పు కోట లోని కొత్త గడ్డ, లేబర్ కాలనీ పరిధి లోని గాంధీ నగర్ లోని రేషన్ దుకాణాల్లో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలను ప్రారంభించి లబ్ధిదారులకు సన్న బియ్యం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని లబ్ధిదారులు కూడా దానిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారికి నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారుడు సన్నబియాన్నే వినియోగించు కోవడంతో పాటు అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని మంత్రి సురేఖ తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ చరిత్రలోనే కాదు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల గుండెల్లో కూడా చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మార్వో ఇక్బాల్, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, పల్లం పద్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్, మీసాల ప్రకాష్, చింతాకుల సునీల్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైనది



**హుజూర్ నగర్, మహా:** ఉపాధ్యాయుని పాత్ర సమాజ విశ్లేషణలో విద్యార్థిని భాగస్వామిని చేయడంతోనే పరిపూర్ణమౌతుందని ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు శ్రీ ఏ.నరసింహా రెడ్డి అన్నారు.పెదవీడు జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు పి.దుర్గాపసాద్ పదవీ విరమణ సందర్భంగా హుజూర్ నగర్ లో ఏర్పాటు చేసిన విద్యా సదస్సులో ఆయన ప్రధాన ఉపన్యాసకుడిగా పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలను ఆలోచనల నుండి దూరం చేయడం ప్రభుత్వాలు ప్రధాన కర్తవ్యంగా పెట్టుకున్నాయని ,అందుకు వ్యతిరేకంగా పౌర సమాజం ముందుకు రావాలని అన్నారు.మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ అధ్యక్షులు సాంబశివరావు మాట్లాడుతూ మానవుని కేంద్రంగా ప్రపంచం పురోగమించాలని ,భావ వాదం దీనికి భిన్నంగా మానవ విలువల తిరోగమనం వైపు తీసుకెళుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. జన విజ్ఞాన వేదిక పూర్వ అధ్యక్షులు అందే సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పినట్లుగా విద్య ప్రాధాన్యత పట్ల సమాజం అప్రమత్తం కావాలన్నారు.శాస్త్ర విజ్ఞానం పెట్టుబడితో మమేకమై అసమానతలను పెంచుతున్న విపత్కర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసారు. ఉపాధ్యాయుని పాత్ర సమాజ విశ్లేషణలో విద్యార్థిని భాగస్వామిని చేయడంతోనే పరిపూర్ణమౌతుందని ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు శ్రీ ఏ.నరసింహా రెడ్డి అన్నారు.


పెదవీడు జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు పి.దుర్గాపసాద్ పదవీ విరమణ సందర్భంగా హుజూర్ నగర్ లో ఏర్పాటు చేసిన విద్యా సదస్సులో ఆయన ప్రధాన ఉపన్యాసకుడిగా పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలను ఆలోచనల నుండి దూరం చేయడం ప్రభుత్వాలు ప్రధాన కర్తవ్యంగా పెట్టుకున్నాయని ,అందుకు వ్యతిరేకంగా పౌర సమాజం ముందుకు రావాలని అన్నారు.మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ అధ్యక్షులు సాంబశివరావు మాట్లాడుతూ మానవుని కేంద్రంగా ప్రపంచం పురోగమించాలని ,భావ వాదం దీనికి భిన్నంగా మానవ విలువల తిరోగమనం వైపు తీసుకెళుతుందని ఆవేదన వ్యక్తం చేసారు.జన విజ్ఞాన వేదిక పూర్వ అధ్యక్షులు అందే సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పినట్లుగా విద్య ప్రాధాన్యత పట్ల సమాజం అప్రమత్తం కావాలన్నారు.శాస్త్ర విజ్ఞానం పెట్టుబడితో మమేకమై అసమానతలను పెంచుతున్న విపత్కర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసారు.




## దళితుల హక్కుల కోసం పోరాడిన సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్

**శాయంపేట, మహా :** శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుక పురస్కరించుకొని శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ,దళిత సంఘం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో దళిత బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు గొప్ప సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ అని అన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన మహానుభావుడు జగ్జీవన్ రామ్.. దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించడమే కాకుండా స్వాతంత్ర అనంతరం చిన్న వయసులో కేంద్ర క్యాబినెట్లో కార్మిక కమ్యూనికేషన్ మంత్రిగా పని చేసి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు.

## నేడు బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- అమనగల్లు మున్సిపాలిటీలో పార్టీ జెండా ఆవిష్కరణ
- ముఖ్యఅతిథిగా మాజీ బీసీ కమిషన్ తల్లోజు ఆచారి

**రంగారెడ్డి జిల్లా, మహా:** బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆమనగల్ మున్సిపాలిటీలో, నేడు ఉదయం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరు కానున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మండల గ్రామ మున్సిపాలిటీ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని బిజెపి పార్టీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి, ఎర్రవోలు శ్రీనివాస్ కోరారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దేశ, రాష్ట్ర ప్రజలందరికీ భారతీయ జనతా పార్టీ అభిమానులకు, నాయకులకు, శ్రేయోభిలాషుల



ఎర్రవోలు శ్రీనివాస్ బిజెపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## దోపిడి దొంగల అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

**వరంగల్, మహా:** వరంగల్ నగరంలో గత 03.04. 2025 రాత్రి 12:45 కు దేశాయిపేట్ రోడ్ లోని సూర్య బార్ వద్ద దారి వెంట వెళ్తున్న ఎల్బీనగర్ వరంగల్ కు చెందిన జాకీర్ లారీలను ఆపి డ్రైవర్ క్లీనర్లను కొట్టి మూడు వేల రూపాయలు గుంజుకున్నా దారి దోపిడి దొంగలను, వరంగల్, దేశాయిపేట్ రోడ్ లోని ఏకశిలా నగర్ కు చెందిన 1. ఎండి షహబాజ్ @ షెబు, తండ్రి పేరు: మోయిన్ పాషా, 2. కదారి పవన్ పాల్@ పవన్, 3. జూపాక మధుకర్ @ మధు లుగా గుర్తించి వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి వారు దొంగిలించిన 3000 రూపాయలను పోలీసులు స్వాధీన పరచుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగింది.

## పేదల పెన్నిధి బాబు జగ్జీవన్ రామ్

### ఘనంగా జయంతి వేడుకలు

**హుజూర్ నగర్ , మహా:** సువిశాల భారతదేశం లో నిరుపేదల పాలిట పెన్నిధిగా అనాడు బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు అని ఆయన ఆశయాలు మరువలేమనిఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు చింతిరాల నాగయ్య అన్నారు. శనివారంపట్టణంలోని బాబు జడ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పలువురుపూల మాలలువేసి ఘనంగానివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం హుజూర్నగర్ అధ్యక్షులు మీసాల శరత్ బాబు మాజీ జెడ్పిటిసి గల్ల వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లాఎం జే ఎఫ్ ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ మంద వెంకటేశ్వర్లు, మీసాల కిరణ్ మాజీ కౌన్సిలర్, బయ్యారపు రామారావు, ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు, సోమపంగు రవీందర్ ,గుండె పంగు బాబు,రెడ్డపంగు వెంకటేశ్వర్లు, పల్లె కాంతి, రెడ పంగు రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# రూ.కోట్లు కురవాలంటే ఇవి చేయాల్సిందే..

కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ 'స్టార్టప్ మహాకుంబ్ 2025'లో చేసిన వ్యాఖ్యలు భారత స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో చర్చకు దారితీశాయి. సంస్థలు డీప్‌టెక్ ఇన్నోవేషన్‌పై దృష్టి సారించడం లేదని, ఈ విభాగానికి వెంచర్ క్యాపిటల్ (వీసీ) నిధులు తగ్గిపోతున్నాయన్నారు. 2023లో డీప్‌టెక్ వీసీ ఒప్పందాల్లో 11%, పెట్టుబడి విలువలో 13% వాటాను కలిగి ఉన్నాయని, అయితే ఈ గణాంకాలు 2024లో వరుసగా 9%, 6%కు పడిపోయాయని తెలిపారు. 2025 ప్రారంభం నాటికి డీప్‌టెక్ వెంచర్లు మొత్తం వీసీ పెట్టుబడుల్లో 9% మాత్రమే ఆకర్షించాయని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ వంటి అద్భుతమైన టెక్నాలజీలపై దృష్టి సారించే డీప్‌టెక్ రంగంలోని స్టార్టప్‌లు వెంచర్ క్యాపిటలిస్టులను ఆకర్షించడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఈ విభాగంలోని స్టార్టప్‌లు తమ విలువను ప్రదర్శించడానికి, నష్టాలను తగ్గించడానికి పెట్టుబడిదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా వ్యూహాత్మక చర్యలను అవలంబించాలి. వెంచర్ క్యాపిటలిస్టులను ఆకర్షించడానికి ఈ రంగంలోని స్టార్టప్‌లు ఎలాంటి విధానాలు అనుసరించాలో నిపుణులు సూచిస్తున్నారు. డీప్‌టెక్ రంగంలోని వీసీలు లోతైన శాస్త్రీయ లేదా సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యమిస్తారు. ఈమేరకు స్టార్టప్‌లు వ్యవస్థాపక బృందాన్ని ఏర్పాటు చేయాలి. సంబంధిత టెక్నాలజీలో నైపుణ్యం కలిగిన పీహెచ్‌డీలు, ఇంజినీర్లు లేదా శాస్త్రవేత్తలు (ఉదా.క్వాంటమ్ కంప్యూటింగ్ స్టార్టప్‌కు క్వాంటమ్ ఫిజికల్ శాస్త్రవేత్త) అవసరం. మార్కెట్ వ్యూహంలో అనుభవం ఉన్న వ్యక్తులు సృజనాత్మకతను జోడిస్తారు. అలాంటివారికి ప్రాధన్యం ఇవ్వాలి. వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించే పరిశ్రమ అనుభవజ్ఞులను కంపెనీలో చేర్చుకోవాలి. డీప్‌టెక్ స్టార్టప్‌లు తరచుగా సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరిస్తుంటాయి. వీసీలను ఆకర్షించాలంటే సమస్యను స్పష్టంగా నిర్ధారించాలి. సామాజిక అవసరాలతో ముడిపడి ఉన్న సవాళ్లను స్పష్టంగా తెలియజేయాలి. ఇప్పటికే ఉన్న ప్రత్యామ్నాయాలతో సమస్యను అధిగమించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేస్తున్నారో తెలపాలి.

# ఆ పాన్ కార్డులకు కొత్త డెడ్‌లైన్..

పాన్ కార్డులకు (PAN Card) సంబంధించి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (CBDT) కొత్త డెడ్‌లైన్‌ను ప్రకటించింది. ఆధార్ ఎల్‌రోల్మెంట్ ఐడీని ఉపయోగించి పాన్ కార్డులు పొందినవారందరూ వచ్చే డిసెంబర్ 31 లోగా దానిని తమ ఒరిజినల్ ఆధార్ నంబర్‌తో భర్తీ చేసుకోవాలని ప్రభుత్వం కోరింది. సీబీడీటీ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. 2024 అక్టోబర్ 1 లేదా అంతకుముందు తమ ఆధార్ దరఖాస్తు నమోదు ఐడీని ఇచ్చి పాన్ కార్డులు వారందరూ తమ ఆధార్ నంబర్‌ను 2025 డిసెంబర్ 31 లోగా ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయాలి. ఈ నోటిఫికేషన్ ఏప్రిల్ 3న విడుదలైంది. అయితే సదరు పాన్‌కార్డుదారులు తమ ఆధార్ నంబర్‌ను ఆదాయపు పన్ను శాఖకు ఎలా తెలియజేయాలన్న దానిపై మాత్రం స్పష్టత లేదు.




**ఆధార్-పాన్ లింకింగ్ లాగేనా?**

నిర్దిష్ట పాన్ హోల్డర్లు ఆధార్ సంఖ్యను ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయడానికి పాన్‌ఆధార్ లింకింగ్ పద్ధతిని ఉపయోగించవచ్చంటున్నారు ట్యాక్స్‌మన్.కామ్ అడ్వైజరీ అండ్ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ నవీన్ వాధ్వా. పాన్ హోల్డర్లు ఈఫైలింగ్ పోర్టల్‌ను సందర్శించి పాన్‌ఆధార్ లింకింగ్ ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుందన్నారు. నిర్దేశిత పాన్ హోల్డర్లు పాన్‌ఆధార్ లింక్ చేస్తే ఎలాంటి పెనాల్టీ వర్తించదని భావిస్తున్నారు. అయితే, దీని గురించి ఆదాయపు పన్ను శాఖ నుంచి మరింత స్పష్టత వస్తే ఇలాంటి పాన్ హోల్డర్లకు ఉపయోగపడుతుందన్నారు. మరో ప్రత్యామ్నాయ మార్గంలో పన్ను చెల్లింపుదారులు ఎన్‌ఎస్‌డీఎల్ ఈగవ్ లేదా యూటీఐఐటీఎస్ఎల్ నిర్దేశిత పాన్ సేవా కేంద్రాన్ని సందర్శించి పాన్ కార్డు, ఆధార్ కార్డు, నిర్దేశిత రుసుము కాపీతో పాటు నిర్దేశిత ఫారాన్ని నింపవచ్చని ట్యాక్స్ కన్సల్టింగ్ సంస్థ భూటా షా అండ్ కో ఎల్ఎల్‌పీ పార్టనర్ స్నేహ పాధియార్ చెబుతున్నారు. సర్వీస్ సెంటర్లో బయోమెట్రిక్ ద్వారా కూడా ఆధార్‌ను ధృవీకరించవచ్చని, పాన్, ఆధార్ డేటాలో పొంతన లేకపోతే బయోమెట్రిక్ అథెంటికేషన్ తప్పనిసరి అని తెలియజేశారు. ప్రస్తుతం, పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయడానికి పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఎందుకంటే పాన్‌ఆధార్ లింక్ కోసం సాధారణ పాన్ హోల్డర్లకు గడువు 2023 జూన్ 30తో ముగిసింది. అందువల్ల పాన్ కార్డును ఆధార్‌తో లింక్ చేయని ఏ పాన్ హోల్డర్ అయినా జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అయితే కేవలం ఆధార్ ఎన్‌రోల్మెంట్ ఐడీని ఉపయోగించి పాన్ కార్డు పొందినవారు ఆ సమయంలో ఒరిజినల్ ఆధార్ నంబర్ లేదు కాబట్టి గడువులోగా రెండింటినీ లింక్ చేయలేరు. కాబట్టి, ఈ పాన్ హోల్డర్లకు ఇప్పుడు ఈ పెనాల్టీ చెల్లించాల్సిన అవసరం నుండి మినహాయింపు ఇవ్వాలి.

**డిసెంబర్ 31 తర్వాత ఏమి జరుగుతుంది?**

పాన్ హోల్డర్లు తమ ఆధార్ నంబర్‌ను 2025 డిసెంబర్ 31 లోగా లేదా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మరేదైనా తేదీలోగా ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అయితే, పాన్ హోల్డర్లు తమ ఆధార్ నంబర్‌ను ఆదాయపు పన్ను శాఖకు అందించడంలో విఫలమైతే ఏమి జరుగుతుందో మాత్రం పేర్కొనలేదు. గడువు తేదీలోగా ఆదాయపు పన్ను శాఖకు ఆధార్ నంబర్ తెలియజేయకపోతే 2026 జనవరి 1 నుంచి పాన్ పనిచేయకపోవచ్చు. అయితే ఈ విషయంలో ఆదాయపు పన్ను శాఖ నుంచి మరింత స్పష్టత వస్తే బాగుంటుందని వాధ్వా పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో రియల్ఎస్టేట్

# ధరలు పెరిగే సూచనలు

కరోనా మహమ్మారి కంటే ముందుతో పోలిస్తే ఇంట్లో గడిపే సమయం పెరిగింది. దీంతో ఇంటి కొనుగోలు ఎంపికలో రాజీ పడటం లేదు. రిస్క్ తీసుకునైనా సరే సొంతింటిని కొనుగోలు చేయాలని.. చిన్న సైజు ఇంటి నుంచి విస్తీర్ణమైన గృహానికి వెళ్లాలని.. ఐసోలేషన్ కోసం ప్రత్యేక గది లేదా కుటుంబ సభ్యులతో గడిపేందుకు హాలిడే హోమ్ ఉండాలని భావించే వాళ్ల సంఖ్య పెరిగింది. దీంతో రాబోయే రోజుల్లో గృహ విభాగానికి డిమాండ్ ఏర్పడటం ఖాయమని జేఎల్ఎల్ -రూఫ్అండ్‌ఫ్లోర్ సంయుక్తంగా నిర్వహించిన సర్వే వెల్లడించింది.




హైదరాబాద్‌తో సహా ముంబై, ఢిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరు, చెన్నై, పుణే నగరాలలో 2,500 మంది గృహ కొనుగోలుదారులతో సర్వే నిర్వహించింది. పలు కీలకాంశాలివే.. వర్క్ ఫ్రం హోమ్, ఆన్‌లైన్ క్లాస్‌ల నేపథ్యంలో ఫ్లోర్ ప్లాన్స్‌లలో మార్పులు చేయాలని కొనుగోలుదారులు కోరుతున్నారు. బాల్కనీ స్థలంలో అదనంగా ఒక గదిని, ఐసోలేషన్ గదిని ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. ఆ తరహా ప్రాజెక్ట్‌లలో కొనుగోళ్లకే కస్టమర్లు మక్కువ చూపిస్తున్నారు. గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్లు లేదా పేరు మోసిన డెవలపర్లకు చెందిన నిర్మాణంలోని ప్రాజెక్ట్‌లలో మాత్రమే కొనుగోళ్లకు సిద్ధమవుతున్నారు. వచ్చే మూడు నెలల కాలంలో 80 శాతం కంటే ఎక్కువ కొనుగోలుదారులు గృహాలను కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. రూ.75 లక్షల కేటగిరీలోని ప్రాపర్టీలను కొనేందుకు సుముఖంగా ఉన్నారు. హైదరాబాద్‌తో సహా బెంగళూరు, చెన్నై, ఢిల్లీ-ఎన్‌సీఆర్ నగరాలలో 3 బీహెచ్‌కే ఫ్లాట్లకు డిమాండ్ పెరిగింది. ఆయా మార్కెట్లలో పెట్టుబడిదారులు తామ ఉండేందుకు గృహాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తిగా ఉన్నారు.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL







# మద్యం మత్తు కాదు

## ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులో షాకింగ్ విషయాలు

**గాంధీనగర్:** వడోదరా కారు ప్రమాదం కేసులో విస్తుపోయే విషయం ఒకటి వెలుగు చూసింది. ఈ కేసులో నిందితుడు రక్షిత్ చౌరాసియా తానేం మద్యం సేవించి బండి నడపలేదంటూ మొదటి నుంచి వాదిస్తున్నాడు. అయితే.. తాజాగా తేలింది ఏంటంటే అతను, అతని స్నేహితులు గంజాయి తీసుకుని కారు నడిపారని!. మార్చి 13వ తేదీన హోలీనాడు వడోదరా కరేలీబాగ్‌లోని అమ్రపాలి చౌరస్తాలో ఘోరం చోటు చేసుకుంది. 23 ఏళ్ల న్యాయ విద్యార్థి రక్షిత్ చౌరాసియా తన ఇద్దరు స్నేహితులతో కలిసి కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ పలు వాహనాలకు మీదకు దూసుకెళ్లాడు. ఈ ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మరణించగా.. మరో ఏడుగురుకి గాయాలయ్యాయి. ఈ ఘటన అక్కడ ఉన్న కెమెరాల్లో రికార్డయ్యింది. అంతేకాదు.. ఘటన తర్వాత కూడా చౌరాసియా ఏదో మత్తులో జోగుతూ ''ఇంకో రౌండ్.. ఇంకో రౌండ్.. ఓం నమఃశివాయ'' అంటూ మాట్లాడిన మాటలు కూడా వైరల్ అయ్యాయి. దీంతో అతను మద్యం సేవించి బండి నడిపి ఉంటాడని అంతా భావించారు. అయితే ఆ వాదనను అతను, ఆ టైంలో అతనితో పాటు మరో ఇద్దరు స్నేహితులు తోసిపుచ్చుతూ వచ్చారు. ఘటన జరిగిన మరుసటిరోజే పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అతనిది ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌గా పోలీసులు ప్రకటించారు. అయితే కారు గుంతలో పడిపోయి ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకున్నాయని.. అందువల్లే తనకేం కనబడక ఆ ప్రమాదం జరిగిందని రక్షిత్ వాదించాడు. కావాలంటే బాధిత కుటుంబాన్ని తాను పరామర్శించి.. పరిహారం అందజేస్తానంటూ ప్రకటించాడు.

ఈ క్రమంలో.. వాళ్ల నుంచి బ్లడ్ శాంపిల్స్ సేకరించిన ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ 20 రోజుల తర్వాత ప్రాథమిక నివేదిక వెల్లడించింది. అందులో రక్షిత్ గంజాయి సేవించి ఉన్నారని తేలింది. దీంతో ఎన్‌డీపీఎస్ యాక్ట్ 1985 ప్రకారం పోలీసులు రక్షిత్‌తోపాటు అతని స్నేహితులపైనా కేసు నమోదు చేశారు. అలాగే.. రక్షిత్‌పై మోటార్ వెహికిల్స్ యాక్ట్‌లోని సెక్షన్ 185 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఇప్పటికే రక్షిత్ వడోదరా సెంట్రల్ జైల్‌లో ఉన్నాడు. అతని స్నేహితుడిని తాజాగా అరెస్ట్ చేయగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నాని, అతని కోసం గాలింపు చేపట్టామని పోలీసులు వెల్లడించారు.




# కర్ణాటకలో ఘోర ప్రమాదం..

## ఒకే ఫ్యామిలీలో ఐదుగురు మృతి


**బెంగళూరు:** కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. లారీని జీపు కొట్టిన ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వివరాల ప్రకారం.. కర్ణాటకలోని కలబుర్గి జిల్లాలోని జీవరగి సమీపంలో శనివారం తెల్లవారుజామున లారీని అధిక వేగంతో వస్తున్న జీపు అదుపు తప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఘటనా స్థలంలోనే ఐదుగురు దుర్మరణం చెందారు, పది మందికి పైగా గాయాలయ్యాయి. బాగల్‌కోట నుంచి కలబుర్గిలోని హజరత్ కాజా గరీబ్ నవాజ్ దర్గాకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారిగా గుర్తించారు. గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

# పుతిన్ దాడులు ఆపాలంటే.. ఇదే కరెక్ట్ ప్లాన్: జెలెన్‌స్కీ



**కీవ్:** ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా రష్యా సైన్యం దాడిలో మరో 16 మంది చనిపోయినట్టు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ అంశంపై జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యాపై అమెరికా ఇప్పటికైనా ఒత్తిడి పెంచాలి అని డిమాండ్ చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తాజాగా వీడియాలో మాట్లాడుతూ.. రష్యా క్షిపణి దాడి తర్వాత ప్రస్తుతం క్రివీరిహ్‌లో రెస్క్యూ ఆపరేషన్లు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి, ఆరుగురు పిల్లలు సహా 16 మంది మరణించారు. ఖార్కివ్ లక్ష్యంగా చేసుకున్న రష్యన్ డ్రోన్ దాడి తర్వాత రోజంతా సహాయక చర్యలు కొనసాగాయి. ఆరు "షాహెద్" డ్రోన్‌లతో రష్యా సైన్యం ఉద్దేశపూర్వకంగా దాడి చేసింది. ఈ దాడులు ప్రమాదవశాత్తు జరగలేదు. రష్యా స్వయంగా అమెరికాతో కాల్పులు విరమణ గురించి చర్చించినప్పటికీ దాడులను కొనసాగిస్తోంది. కాల్పుల విరమణను రష్యా అధ్యక్షుడు పుతిన్ పదేపదే ఉల్లంఘిస్తున్నారు. అందుకే రష్యాపై ఒత్తిడి చాలా అవసరం. రష్యాపై ఇంకా ఆంక్షలు విధించాలి. కాల్పుల విరమణకు సంబంధించి పుతిన్‌పై అన్ని విధాలుగా ఒత్తిడి తెస్తేనే రష్యా దాడులు చేయకుండా ఉండగలదు. మార్చి 11వ తేదీ నుంచి పుతిన్ కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూనే ఉన్నారు. చర్చల ద్వారా రష్యాపై ఒత్తిడి పెంచాలి. అప్పుడే పుతిన్ దారిలోకి వస్తారు అంటూ చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా, అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఉక్రెయిన్‌రష్యా యుద్ధంపై ఫోకస్ పెట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇరు దేశాల అధ్యక్షులతో ట్రంప్ చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ కోసం ప్రయత్నించారు.

# బావిలో పడిన కోడలు రక్షించేందుకు బావిలోకి దూకిన అత్త



**అన్నానగర్:** విల్లుపురం జిల్లా మేల్ మలయనూర్ సమీపంలోని పాలంబుండి గ్రామానికి చెందిన అయ్యప్పన్. ఇతని భార్య సరసు (22). ఆవులకు గడ్డి కోసేందుకు బుధవారం పొలానికి వెళ్లింది. ఆ సమయంలో అక్కడ నడుచుకుంటూ వెళ్తున్న సరసు ప్రమాదవశాత్తు జారి పక్కనే ఉన్న 60 అడుగుల లోతున్న బావిలో పడిపోయింది. ఆమెకు ఈత రాక కేకలు వేసింది. కేకలు విన్న అత్త మల్లిక (45) సరసును రక్షించేందుకు బావిలోకి దూకింది. ఈమెకు ఈత రాకపోవడంతో వారిద్దరూ బావిలో రాయిని పట్టుకుని కేకలు పెట్టారు. కేకలు విని చుట్టుపక్కల వారుఅగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. మేల్ మలయనూరు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని బావిలోకి దిగి మల్లిక, సరసులను సురక్షితంగా బయటకు తీసి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# భార్య, ఇద్దరు పిల్లలను చంపి తానూ ఆత్మహత్య






**యశవంతపుర:** కుటుంబ కలహాలకు ఓ కుటుంబమే కడతేరింది. ప్రభుత్వ ఉద్యోగి తన భార్య, ఇద్దరు పిల్లలను హత్య చేసి, అనంతరం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కలబురగి పట్టణం జీవర్గి రోడ్డులోని కెహెచ్‌బీకాలనీ అపార్ట్‌మెంట్‌లో బుధవారం జరిగింది. సంతోష్ కోరళ్లి(45) అనే వ్యక్తికి బీదర్‌కు చెందిన శృతి(32)తో పదేళ్ల క్రితం వివాహమైంది. ఈయన జెస్కాంలో ఉద్యోగం చేస్తున్నాడు. వీరికి మునిశ్(9), మూడు నెలల అనిశ్ అనే సంతానం ఉన్నారు. శృతి పుట్టింటికి వెళ్లే విషయంలో బుధవారం దంపతుల మధ్య గొడవ జరిగింది. ఇదే విషయాన్నిసంతోష్ తన తండ్రికి ఫోన్ చేసి చెప్పాడు. కాగా తనను పుట్టింటికి పంపకపోతే చావో రేవో తేల్చుకుంటానని శృతి పేర్కొంది. విచక్షణ కోల్పోయి భార్య, ఇద్దరు పిల్లలను గొంతుపిసికి హత్య చేశాడు. అనంతరం సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కలబురగి నగర కమిషనర్ డాక్టర్ శరణప్ప ఘటన స్థలాన్ని పరిశీలించారు. స్టేషన్ బజార్ పోలీసులు కేసు నమోదు చేసుకోని విచారణ చేస్తున్నారు. మానసిక సమస్యలతో సంతోష్ ఈ అకృత్యానికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. కలబురగి ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అందజేశారు.

# మోదీకి శ్రీలంక మిత్ర విభూషణ పురస్కారం

**కొలంబో:** మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోదీ శ్రీలంకకు చేరుకున్నారు. ఘన స్వాగతంలో భాగంగా.. కొలంబోలోని ఇండిపెండెన్స్ స్క్వేర్ వద్ద భారత ప్రధానికి గార్డ్ ఆఫ్ ఆనర్ దక్కింది. ఇవాళ ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకేతో మోదీ భేటీ కానున్నారు. కాగా, ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య ఇంధనం, రక్షణ, వాణిజ్య, డిజిటల్ ఒప్పందాలు కుదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే.. భారత్ సహకారంతో ఆ దేశంలోనూ పలు ప్రాజెక్టులు నిర్మాణం జరిగే అవకాశం ఉంది.

**మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం**

శ్రీలంకలో పర్యటిస్తున్న భారత ప్రధాని నరేంద్రమోదీని 'శ్రీలంక మిత్ర విభూషణ' పురస్కారాన్ని అందజేశారు.



ఈ అవార్డు అందుకోవడానికి మోదీ అన్నివిధాల అర్హుడని అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే అన్నారు.

# సలార్ విలన్‌కి నోటీసులు



గత శుక్రవారం థియేటర్లలోకి వచ్చిన 'ఎల్ 2: ఎంపురాన్' పలు వివాదాలకు కారణమైంది. కొన్ని సీన్లు మత విద్వేషాలని రెచ్చగొట్టేలా ఉన్నాయని అభ్యంతరాలు రావడంతో సెన్సార్ మళ్లీ కత్తెరకు పనిచెప్పింది. దీంతో చాలా సన్నివేశాల్ని తొలగించారు. అయితే ఆ గొడవ ఇంకా చల్లారనట్లు కనిపిస్తోంది. ఈ సినిమాని రిలీజ్ చేసిన నిర్మాత గోకులం గోపాలన్ ఇల్లు, ఆఫీసుల్లో ఐటీ సోదాలు జరిగాయి. రూ.1000 కోట్ల మేర అక్రమ సంపాదన గుర్తించినట్లు వార్తలొస్తున్నాయి. ఇది నిజమా కాదా అని అనుకునేలోపే చిత్ర దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కి షాక్ తగిలింది. 2022 నుంచి సినిమాల ద్వారా ఆర్జించిన మొత్తం గురించి లెక్కలు చెప్పాలని ఐటీ అధికారులు నోటీసులు పంపించారు. కడువ, జనగణమన, గోల్డ్ సినిమాలకు సంబంధించి రెమ్యునరేషన్ సమాచారం అందించాలని నోటీసుల్లో అధికారులు పేర్కొన్నారు. అయితే ఈ సినిమాలకు సహ నిర్మాతగా వ్యవహరించిన పృథ్వీరాజ్.. ఎలాంటి పారితోషికం తీసుకోలేదు. కానీ కో ప్రొడ్యూసర్ గా రూ.40 కోట్ల మేర ఆర్జించనట్లు తెలుస్తోంది.

ఇదంతా కూడా చాలా సాధారణమైన నోటీసులు అని ఆదాయపు పన్ను శాఖ నోటీసుల్లో పేర్కొంది. గత నెల 29న పృథ్వీరాజ్ కి మెయిల్ రాగా.. ఏప్రిల్ 29లోగా దీనిపై వివరణ ఇవ్వాలని క్లారిటీ ఇచ్చారు. స్వతహాగా పృథ్వీరాజ్ మలయాళ నటుడు అయినప్పటికీ.. సలార్ (Salaar Movie) చిత్రంతో తెలుగు వాళ్లకు బాగా దగ్గరయ్యాడు. ప్రస్తుతం మహేశ్‌రాజమౌళి మూవీలోనూ కీలక పాత్రలో నటిస్తున్నాడు.

## డ్యాన్స్‌తో దుమ్మురేపిన స్టార్ హీరో సతీమణి.. రీఎంట్రీ కోసం ప్లాన్



నటనకు ఎల్లలు ఎలాగైతే లేవో ప్రేమకు సరిహద్దులు ఉండవు. దీనికి చిన్న ఉదాహరణ నటుడు ఆర్య, నటి ఆయేషా సైగల్. ప్రేమబంధం ఎప్పుడు ఎవరితో ముడిపడుతుందో ఎవరికి తెలియదు. కోలీవుడ్‌లో ప్రముఖ కథానాయకుడిగా రాణిస్తున్న ఆర్యకు, బాలీవుడ్ భామ ఆయేషా సైగల్‌కు (Sayyeshaa Saigal) అలా ప్రేమబంధం ముడిపడింది. అఖిల్ అనే తెలుగు చిత్రం ద్వారా కథానాయికిగా ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీని దర్శకుడు విజయ్ కోలీవుడ్‌కు పరిచయం చేశారు. నటుడు రవి మోహన్‌కు జంటగా వనమగన్ చిత్రంలో నటించారు. ఆ చిత్రం ఆశించిన విజయాన్ని అందుకోలేక పోయినా, ఆయేషా సైగల్ మాత్రం మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే ఆ తరువాత తమిళంతో పాటు కన్నడం, హిందీ భాషల్లో కొన్ని చిత్రాల్లో నటించినా స్టార్ హీరోయిన్ ఇమేజ్‌ను అందుకోలేకపోయారు. కాగా ఆర్యకు జంటగా గజినీకాంత్ చిత్రంలో నటిస్తున్న సమయంలో ఆయనతో పరిచయం ప్రేమగా మారి పెళ్లికి దారి తీసింది. ఇరు కుటుంబసభ్యుల అనుమతితో పెళ్లి చేసుకున్నారు. వివాహనంతరం ఆయేషా సైగల్ నటనకు బ్రేక్ ఇచ్చారు. వీరికి ఒక కూతురు కూడా పుట్టింది. దీంతో ఆయేషా సైగల్ మళ్లీ నటనపై దృష్టి సారించారు. అందుకోసం తన వంతు ప్రయత్నాలు చేయడం మొదలెట్టారు. అందుకు సోషల్ మీడియాను వేదికగా మార్చుకున్నారు. మరో విషయం ఏమిటంటే ఆయేషా సైగల్ మంచి డాన్సర్. తన డాన్స్ రీల్స్‌ను తరచూ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ నెటిజన్లకు పని చెబుతూ ఉంటారు. అలా తాజాగా ఈమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియో ఇప్పుడు విపరీతంగా వైరల్ అవుతోంది. 2013లో విడుదలైన రేస్-2 చిత్రంలోని లాట్ లక్ కయా అనే పాటకు ఆమె డాన్స్ చేశారు. ఆ వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అది చూసిన నెటిజన్లు అమ్మ అయితే మాత్రం డాన్స్ ఆడకూడదా ఏంటి అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా త్వరలో ఆర్య, ఆయేషా జంటగా కొత్త చిత్రంలో నటించడానికి సిద్ధం అవుతున్నారన్నది తాజా సమాచారం.

## హిట్ 8లో 8 మంది హీరోలా? ఎవరెవరు?



ప్రస్తుతం బాలీవుడ్, టాలీవుడ్ అని తేడా లేకుండా సీక్వెల్స్ సందడి చేస్తున్నాయి. ఒక సినిమా హిట్ అయితే అదే లైన్‌తో వరుసగా 2, 3 తీయడం అనేది ఒక సంప్రదాయంగా మారిపోతోంది. అయితే ఇప్పటి దాకా సీక్వెల్స్ అంటే 2 లేదా 3కే పరిమితం కాగా...ఓ సినిమా మాత్రం పెద్ద ఎత్తున సీక్వెల్స్‌తో కొత్త ట్రెండ్‌ని సెట్ చేయనుంది. ఆ సినిమా పేరు హిట్. నేచురల్ స్టార్ నాని నిర్మాణ బాధ్యతలు పంచుకుని శైలేష్‌కొలను దర్శకత్వంలో రూపొందిన 'హిట్' ఫస్ట్, సెకండ్ కేసులు రెండూ కమర్షియల్ గా విజయాలు దక్కించుకున్నాయి. ఈ నేపథ్యంలో త్వరలోనే హిట్ 3 (HIT 3) కూడా రానున్న సంగతి మనకి తెలుసు. 'హిట్' లో విశ్వక్ సేన్, 'హిట్ 2' లో అడివి శేష్, 'హిట్ 3' లో నాని హీరోలుగా నటించిన సంగతి తెలిసిందే. అయితే 'హిట్' సిరీస్ లో భాగంగా మొత్తం 8 సినిమాలు వస్తాయని గతంలోనే సినిమా టీమ్ వెల్లడించింది కాబట్టి 'హిట్ 4' 'హిట్ 5' 'హిట్ 6' 'హిట్ 7' 'హిట్ 8' కూడా తెరకెక్కనున్నట్టు స్పష్టం అవుతోంది. అయితే హిట్ 8 కోసం ఓ కొత్త సెన్సేషన్ క్రియేట్ చేయాలని టీమ్ యోచిస్తోందని సమాచారం. హిట్ 1 నుంచి 'హిట్ 7 వరకు నటించిన హీరోలందరూ కలిసి హిట్ 8లో తెర పంచుకోనున్నారని తెలుస్తోంది. వీరంతా కలిసి ఓ పెద్ద కేసుని సాల్వ్ చేస్తారని అంటున్నారు. నిజానికి హిట్ 'హిట్ 2'లో నాని కనిపించినట్టే హిట్ 3లో హీరో అడివి శేష్, విశ్వక్‌సేన్ కూడా కనిపించాల్సి ఉంది. అయితే అడవి శేష్ మాత్రం స్పెషల్ రోల్ చేస్తున్నాడు కానీ, విశ్వక్‌సేన్ మాత్రం లేకపోవడానికి కారణం...నాని వెనుక చేతులు కట్టుకుని నిలబడటానికి విశ్వక్ సేన్ సుముఖత వ్యక్తం చేయలేదని వినికిడి. దీంతో అతని రిఫరెన్స్ ను మాత్రమే తీసుకుంటారట. అయితే హిట్ 2లో చేసినట్టే... క్లైమాక్స్ లో 'హిట్ 4' లో నటించే హీరో ఎవరు అనేది రివీల్ చేస్తారంటూ కూడా మరో ప్రచారం జరుగుతోంది. మొన్నటి వరకు బాలకృష్ణ 'హిట్ 4'లో హీరో గా చేయనున్నారంటూ కొన్ని వార్తలు హల్‌చల్ చేశాయి. కారణమేమో గానీ అది వాస్తవరూపం దాల్చలేదు. ఇప్పుడు తెలుగులోనూ ప్రేక్షకులకు చిరపరిచితమైన తమిళ హీరో కార్తీ 'హిట్ 4' లో హీరోగా ఫిక్స్ అయినట్లు సమాచారం. ఈ విషయాన్ని రివీల్ చేసే విధంగా 'హిట్ 3' లో కార్తీ కామియో ఉంటుందని సమాచారం. అయితే ఈ విశేషాలను టీమ్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. త్వరలో ప్రకటిస్తుందా? లేక సర్‌ప్రైజ్ కోసం సీక్రెసీ మెయిన్‌టైన్ చేస్తుందా? చూడాలి.

## రెండేళ్ల తర్వాత ఓటీటీలోకి వచ్చిన తెలుగు సినిమా



తెలుగు సినిమాలు ఎప్పటికప్పుడు థియేటర్లలో రిలీజ్ అవుతూనే ఉంటాయి. కాకపోతే వీటిలో ఓటీటీ, టీవీలోకి వచ్చేవి మాత్రం చాలా తక్కువగా ఉంటాయని చెప్పొచ్చు. కొన్నింటికి నెలలు లేదంటే ఏళ్ల తర్వాత మోక్షం దక్కుతుంది. అలా దాదాపు రెండేళ్ల తర్వాత ఓ మూవీ ఓటీటీలోకి వచ్చేసింది. నిహాల్, ద్రిషిక చందర్ నటించిన మిస్టరీ థ్రిల్లర్ సినిమా 'ద స్టోరీ ఆఫ్ ఏ బ్యూటీఫల్ గర్ల్'. 2023 మే 12న థియేటర్లలో రిలీజైన ఈ చిత్రంలో స్టార్స్ లేకపోవడంతో ఇలా వచ్చి అలా వెళ్లిపోయింది. ఇప్పుడు దాదాపు రెండేళ్ల గ్యాప్ తర్వాత అమెజాన్ ప్రైమ్ ఓటీటీలోకి ఎలాంటి హడావుడి లేకుండా వచ్చేసింది. ప్రస్తుతం రూ.99కు రెంట్ విధానంలో స్ట్రీమింగ్ అవుతోంది. 'ద స్టోరీ ఆఫ్ ఏ బ్యూటీఫల్ గర్ల్' విషయానికొస్తే.. ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్ట్ చరిత్ర (ద్రిషిక) కనిపించకుండా పోతుంది. దీంతో ఐపీఎస్ ఆఫీసర్ ఆదిత్య రంగంలోకి దిగుతాడు. విక్రమ్ అనే వ్యక్తిని కలుస్తాడు. ఇతడి చెప్పిన దానిబట్టి రవి (నిహాల్)తో చరిత్ర ప్రేమలో ఉందనే విషయం బయటపడుతుంది. మరి ఆదిత్య.. చరిత్ర ఆచూకీ కనుగొన్నాడా లేదా అనేది మిగతా స్టోరీ.

# క్రీడా వార్తలు SPORTS NEWS



## పంజాబ్ కింగ్స్ ను బోల్తా కొట్టించిన రాజస్థాన్ రాయల్స్

### సంజూ శాంసన్ కెప్టెన్సీలో సంచలన విజయం

### టార్గెట్ ను ఛేదించలేక కింగ్స్ బొక్క బోర్లా

**మహా:** పంజాబ్ కింగ్స్ కు రాజస్థాన్ రాయల్స్ దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. సంజూ శాంసన్ కెప్టెన్సీలో విజయాన్ని నమోదు చేసుకుంది. పంజాబ్ కు 206 పరుగుల భారీ లక్ష్యాన్ని ఇచ్చింది. ఈ టార్గెట్ ను ఛేదించలేక కింగ్స్ బొక్క బోర్లా పడ్డారు. 155 పరుగులకే ఆలౌట్ అయిపోయి 51 పరుగుల తేడాతో ఓడిపోయింది. పంజాబ్ బ్యాటర్ నేహాల్ వధేరా 62 పరుగులతో హాఫ్ సెంచరీ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇతని తర్వాత మాక్స్ వెల్ ఒక్కడే 30 పరుగులు చేసాడు. నేహాల్ , మ్యాక్స్ వెల్ చాలా సేపు క్రీజులో ఉండి జట్టు విజయానికి పాటు పడ్డారు. కానీ మిగతా బ్యాటర్లు ఎవరూ కనీసం డబుల్ డిజిట్ కూడా కొట్టకపోవడంతో మ్యాచ్ ను చేజార్చుకోవాల్సి వచ్చింది. కింగ్స్ బ్యాటింగ్ మొదలు పెట్టిన దగ్గర నుంచే వికెట్లను పోగొట్టుకుంటూ వచ్చింది. 50 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, అంతకు ముందు మ్యాచ్ లో బాగా ఆడిన ప్రభ్ మన్ సింగ్ ఎవరూ కూడా ఎక్కువసేపు ఉండలేదు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 3, సందీప్ శర్మ 2, మహీశ్ తీక్షణ 2, కార్తికేయ, హసరంగ చెరో వికెట్ తీశారు.

**టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్**

చండీఘడ్ వేదికగా పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. జైస్వాల్ 67తో స్కోర్‌తో అదరగొట్టాడు. చివర్లో రియాన్ పరాగ్ 25 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 43 పరుగులు చేసి మెరుపులు మెరిపించాడు. కెప్టెన్ సంజు శాంసన్ కూడా 38 పరుగులతో రాణించాడు. నితీశ్ రాణా 12, హెట్ మయర్ 20, ధ్రువ్ జురెల్ 13 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. ఫెర్గూసన్ 2, మార్కో జన్‌సెన్, అర్షదీప్ తలా వికెట్ తీశాడు

## చెన్నైకి హ్యాట్రిక్ ఓటమి

### చెపాక్‌లో బోణీ కొట్టిన ఢిల్లీ క్యాపిటల్స్.. కేఎల్ రాహుల్ సూపర్ ఇన్నింగ్స్

### వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచిన ఢిల్లీ.. పాయింట్ల పట్టికలో నెంబర్ వన్








**మహా:** పాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం సాధించింది. 20 ఓవర్లలో 25 పరుగుల తేడాతో లక్ష్యాన్ని ఛేదించింది. వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచిన ఢిల్లీ పాయింట్ల పట్టికలో మొదటి స్థానానికి చేరుకుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా మూడోసారి కూడా ఓడిపోయింది. 15 ఏళ్లకి తర్వాత చెపాక్ స్టేడియంలో ఢిల్లీ గెలవడం విశేషం. చివరిసారిగా 2010లో అక్కడ గెలిచింది. 184 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సీఎస్‌కే.. 5 వికెట్లు కోల్పోయి కేవలం 158 పరుగులు మాత్రమే చేసింది. విజయ్ శంకర్ 69తో స్కోర్‌ను ముందుకు తీసుకెళ్లిన ఫలితం లేకపోయింది.ధోని 30, దూబే 18 పరుగులు చేశారు. జడేజా 2, విప్రాజ్ 2 పరుగులతో నిరాశపర్చారు. ముకేశ్, కుల్దీప్‌లు తలో వికెట్ తీశారు. తొలుత టాస్ బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీకి మొదటి ఓవర్లోనే షాక్ తగిలింది. జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ డకౌట్ అయ్యాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన అభిషేక్ పొరెల్ వరుసగా 4,6,4,4 బాదాడు. ఆ తర్వాత అభిషేక్‌ని జడేజా తన తొలి ఓవర్లోనే ఔట్ చేశాడు. అక్షర్ పటేల్ 21 పరుగులు చేసి నూర్ అహ్మద్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయిపోయాడు. 12 ఓవర్లకు స్కోరు 100 దాటింది. 33 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన కేఎల్ రాహుల్.. ఫామ్‌లో ఉండి బాల్‌ను బౌండరీలకు పంపించారు. రిజ్వీని 17వ ఓవర్‌లో ఖలీల్ ఔట్ చేశారు. పతిరన వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్‌లో రాహుల్ ధోనికి క్యాచ్ ఇచ్చాడు. ఇక అశుతోష్ శర్మ ఒక్క పరుగుతో రనౌట్ అయ్యాడు. మొత్తానికి స్కోర్ 183 పరుగులకు చేరుకుంది. బరిలోకి దిగిన సీఎస్‌కే లక్ష్యాన్ని ఛేదించలేక వరుసగా మూడోసారి కూడా ఓడిపోయింది.

## మ్యాచ్ మధ్యలో కరెంట్ కట్

### స్టేడియంలో అంతా చీకటి

### పాకిస్థాన్, న్యూజిలాండ్ మ్యాచ్‌లో వింత అనుభవం

**మహా:** న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న పాకిస్థాన్ జట్టుకు వింత అనుభవం ఎదురైంది. పాకిస్థాన్‌తో మూడో వన్డే ఆడుతోంది న్యూజిలాండ్. పాకిస్థాన్ బ్యాటింగ్ చేస్తున్న క్రమంలో 30వ ఓవర్లో స్టేడియం ఫ్లడ్ లైట్లు అకస్మాత్తుగా ఆగిపోయాయి. దీంతో బే ఓవల్ స్టేడియం మొత్తం చిమ్మ చీకటి కమ్ముకుంది. మైదానంలో ఉన్న ప్లేయర్లకు ఏం కనిపించలేదు. కామెంటేటర్లు, అభిమానులు షాక్ గురయ్యారు. అనంతరం కొద్దిసేపటి తర్వాత లైట్లు ఆన్ అయ్యాయి. మ్యాచ్ తిరిగి ప్రారంభమయ్యింది. న్యూజిలాండ్ పేసర్ జాకోబ్ డఫ్ఫీ బంతిని వేస్తున్న క్రమంలో ఈ ఘటన జరిగింది. కొంచెం అటు ఇటు అయినా పెను ప్రమాదం జరిగేది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com